28CTR 2:28CTR 2.qxd 6/28/2026 10:42 PM Page 1



# రోగులకు పక్కాగా వైద్య సేవలు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి**



**యాదమరి, జూన్ 28 ప్రభాతవార్త:**

పిహెచ్‌సికి వైద్యం కోసం వచ్చే రోగులకు పక్కాగా వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంను పరిశీలిస్తూ ఆదివారం డిఎంహెచ్ఓ డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి మాదిరెడ్డిపల్లి పిహెచ్‌సి కేంద్రంను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వరప్రసాద్‌కు డిఎంహెచ్ఓ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ పిహెచ్‌సిలోని పలు రికార్డులన తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంజీవని కార్యక్రమంకు సంబంధించి ప్రతి రోగికి పరీక్షలు నిర్వహించి కార్డులు అందజేయాలన్నారు. అలాగే పిహెచ్‌సిలోని ల్యాబ్, ఫార్మసీలను డిఎంహెచ్ఓ తనిఖీ చేసి రోగులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కె.వరప్రసాద్, డాక్టర్ కె.జ్యోతిలు, ఎంపిహెచ్ఇఓ రాజు, ఇతర పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

### పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం

యామదరి మండల పరిధిలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం అయ్యింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగశశిభూషణ్‌రెడ్డి 184 గొల్లపల్లి, 12 కమ్మపల్లి, దళవాయిపల్లి గ్రామాల్లోని పోలియో బూత్‌లను పరిశీలించారు. దళవాయిపల్లి పోలియో చుక్కల బూత్ తో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొరార్జీ పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమం లో మాదిరెడ్డిపల్లి పిహెచ్‌సి డాక్టర్ వరప్రసాద్ పాల్గొన్నారు. అలాగే యాదమరి ప్రాథమిక పాఠశాల పోలియో చుక్కల బూత్‌తో తహసిల్దారు పార్థసారధి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో యాదమరి పిహెచ్‌సి డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్, డాక్టర్ జగదీష్, సిహెచ్ఓ శ్రీనివాసమూర్తి, హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మీపతి, పిహెచ్‌సి సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో చుక్కలు వేసిన నాయకులు



**కుప్పం, జూన్ 28 ప్రభాతవార్త**

కుప్పం మున్సిపాలిటీలో ఆదివారం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంను పలుచోట్ల ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. కమతమూరులో రెస్కో ఛైర్మన్ ప్రతాప్, రెస్కో కార్యాలయం వద్ద మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్ కార్యక్రమం ప్రారంభించారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ వద్ద మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, డికెపల్లిలో కడ సభ్యుడు రాజ్‌కుమార్, టేలర్ స్కూల్ వద్ద మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్ కార్యక్రమంను ప్రారంభించారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా ఈకార్యక్రమం కొనసాగింది.

## 28928మంది చిన్నారులకు పోలియో చుక్కలు



**కుప్పం, జూన్ 28 ప్రభాతవార్త**

కుప్పం నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైనట్లు డిప్యూటీ డిఎంహెచ్ఓ గంగాదేవి తెలిపారు. నియోజకవర్గంలో 13 పిహెచ్‌సిల పరిధిలో 0-5 ఏళ్లలోపు 30536మంది చిన్నారులను గుర్తించామన్నారు. ఆదివారం సాయంత్రం నాటికి 28928మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంకు మొత్తం 193 బూత్‌లు ఏర్పాటుచేశామన్నారు. 11 మొబైల్ టీమ్లు, 2ట్రాన్సిట్ టీములను ఏర్పాటుచేశామన్నారు. మొత్తం 776మంది సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు చెప్పారు.

## కుప్పంరూరల్‌లో పల్స్‌పోలియో విజయవంతం



**కుప్పం, జూన్ 28 ప్రభాతవార్త**

కుప్పం గ్రామీణ మండలంలో ఆదివారం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. మండలంలోని గుడ్లనాయనపల్లి గ్రామంలో ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే రాగిమానుమిట్టలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ తల్లిదండ్రులు 0-5 ఏళ్లలోపు చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో చుక్కల పట్ల పిల్లల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళనలు చెందక పిల్లలకు తప్పక పోలియో చుక్కలు వేయించాలని కోరారు.

## 3,874 పిల్లలకు పోలియో చుక్కలు

**పెనుమూరు, జూన్ 28 ప్రభాతవార్త:**



పెనుమూరు మండల పరిధిలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో 3,874 మంది 0-5 సంవత్సరం పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. మండల పరిధిలో జరుగుతున్న పోలియో చుక్కల కార్యక్రమంను పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ హర్షవర్ధన్, శ్రీధర్‌లు పర్యవేక్షించారు. పెనుమూరు జడ్పీ ఉన్నత పాఠశాల పోలియో చుక్కల కేంద్రంలో డాక్టర్ అనిల్‌కుమార్ హాజరై విద్యార్థులకు పోలియో చుక్కలు వేశారు. మండల పరిధిలో ఆదివారం జరిగిన పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం అయ్యిందని డాక్టర్ అనిల్‌కుమార్ పేర్కొన్నారు.

## పోలియో రహిత దేశానికి కృషి చేయాలి

**- ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం**



**కుప్పం, జూన్ 28 ప్రభాతవార్త**

పోలియో రహిత భారతదేశానికి ప్రజలందరూ కృషి చేయాలని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. ఆదివారం శెట్టిపల్లిలో ఆయన పల్స్ పోలియో కార్యక్రమంను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-5 ఏళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలను తల్లిదండ్రులు తప్పక వేయించాలన్నారు. వీటిపై ఎలాంటి అపోహలకు తావివ్వరాదన్నారు. పోలియో చుక్కలు వేయకుంటే పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుందనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, శ్రీ తిరుపతి గంగమ్మగుడి ఛైర్మన్ బిఎంకె రవిచంద్ర, మాజీ ఎంపిపి డాక్టర్ వెంకటేష్, మాజీ సర్పంచ్ ఎల్లప్ప పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

**- పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు**



**కుప్పం, జూన్ 28 ప్రభాతవార్త**

చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో కీలకమని పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఏరియా ఆస్పత్రిలో ఆయన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. పలుచోట్ల తల్లిదండ్రుల నిర్లక్ష్యమో భయమో కానీ పోలియో చుక్కలు వేయించక ఎంతోమంది అవిటివారిగా మిగిలిపోయారన్నారు. అలాంటి పరిస్థితులకు తావివ్వరాదన్నారు. మన పిల్లల భవిష్యత్తు గురించి తల్లిదండ్రులు ఆలోచించాలన్నారు. పోలియో చుక్కల పట్ల ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, కార్పోరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, నేతలు విభూషణ్, ఎవి రవి, వెంకటరమణబాబు, తెలుగుయువత అధ్యక్షుడు ప్రశాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన వారు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడాలి

**- వైకాపా బిఎల్ఎ ఇన్‌చార్జ్ ఈశ్వర్**

**కుప్పం, జూన్ 28 ప్రభాతవార్త**



గ్రామాల్లో అర్హులైన వారు ఓటర్ల జాబితాలో ఉండేలా బూత్ లెవెల్ ఏజెంట్లు వ్యవహరించాలని వైకాపా కుప్పం మండల బిఎల్ఎల ఇన్‌చార్జ్ ఈశ్వర్ పేర్కొన్నారు. ఆదివారం కుప్పంలోని ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్సీ భరత్ సూచనల మేరకు బిఎల్ఎల ఇన్‌చార్జ్ ఈశ్వర్, మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, రాష్ట్ర వన్నియకుల క్షత్రియ విభాగం ఛైర్మన్ హెచ్ఎం శ్రీను బిఎల్ఎలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధినేత వైఎస్ జగన్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ భరత్ ఆదేశాల మేరకు బిఎల్ఎలతో సమావేశమైనట్లు తెలిపారు. బిఎల్ఓలు గ్రామాల్లో ఓటర్ల జాబితాలు పరిశీలించి చనిపోయినవారి ఓట్లు తొలగించేలా చూడాలన్నారు. అలాగే 18 ఏళ్లు నిండిన యువతీయువకులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా వారికి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంను గ్రామాల్లో పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో బిఎల్ఎలు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## పోలియో చుక్కలతో పోలియో రహిత సమాజం

**గుడిపాల, జూన్ 28 ప్రభాతవార్త:**



రెండు చుక్కలతో పోలియో రహిత సమాజం ఆవిష్కరించడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలని జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ హనుమంతరావు పిలుపునిచ్చారు. గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం డిఐఓ డాక్టర్ హనుమంతరావు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ళలోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో రహిత సమాజం ఆవిష్కరణ అవుతుందని, ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పక్కాగా చర్యలు తీసుకుంటున్నాయని, ప్రతి తల్లిదండ్రులు ఐదేళ్ళలోపు చిన్నారులకు విధిగా పోలియో చుక్కల కేంద్రాలకు తమ పిల్లలను తీసుకువచ్చి చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. గుడిపాల పిహెచ్‌సి పరిధిలో ఆదివారం 93 శాతం పోలియో చుక్కల కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన వారికి సోమ, మంగళవారాల్లో ఇంటికి వెళ్ళి చుక్కలు వేసి వంద శాతం పోలియో చుక్కల కార్యక్రమంను విజయవంతం చేస్తామని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సంధ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి డాక్టర్ చంద్రమహేష్, సిహెచ్ఓ బాల సూర్యనారాయణ, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిపురంలో పల్స్ పోలియో విజయవంతం

**శాంతిపురం, జూన్ 28 ప్రభాతవార్త**



శాంతిపురం మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. శాంతిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3382 మంది గాను 3150 మందికి పల్స్ పోలియో చుక్కలు 95 వేశారు. అలాగే రాళ్ల బూదుగూరు ఆరోగ్య కేంద్రం పరిధిలో 3383 గాను 3267 మందికి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది. సి బండపల్లి లో ఎంపీటీసీ నామాలప్ప పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శివకుమారి, రాజు, వనజ ,ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోతో అంగవైకల్యం దూరం



**రామకుప్పం, జూన్ 28 ప్రభాతవార్త**

చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేయడం ద్వారా అంగవైకల్యం దూరమవుతుందని రాష్ట్ర గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి, మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ,ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, నారాయణ చారి పేర్కొన్నారు. ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మండలంలోని 23 పంచాయతీల్లోని గ్రామాల్లో ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నపిల్లలకు రెండు చుక్కలు వేసి అంగవైకల్యాన్ని దూరం చేయాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేయించుకొని వారు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ ,ఎంపీపీ సులోచనగురప్ప, సీతాపతి, రామ్మూర్తి, చలపతి ,చిన్న కృష్ణ, రామరాజు నాయక్, కృష్ణా నాయక్, జయశంకర్, విశ్వనాథ్, రఫీ, విజయ్ రెడ్డి, శంకరాచలం తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాలో చేరిన డాక్టర్ ప్రభాకర్ కుటుంబీకులు



**కుప్పం, జూన్ 28 ప్రభాతవార్త**

సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రభాకర్ ఆయన కుటుంబీకులు ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు డాక్టర్ ప్రభాకర్‌ను పార్టీ కండువా కప్పి సాదర ంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నచ్చడంతో తాము తెదేపాలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, కౌన్సిలర్ సోమశేఖర్, కార్పోరేషన్ డైరెక్టర్ వేణు, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్,మాజీ ఎంపిపి డాక్టర్ వెంకటేష్, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ సూర్యప్రకాష్, విస్తరణ కమిటీ సభ్యుడు మంజు, మహిళా నేత శ్రీదేవి పాల్గొన్నారు.

## కమిషనర్‌చే సర్ కార్యక్రమం పరిశీలన

**కుప్పం, జూన్ 28 ప్రభాతవార్త**



కుప్పం మున్సి పాలిటీలో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమంను ఆదివారం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక సచివాలయాలతో పాటు పట్టణం లోని పలుచోట్ల జరుగుతు న్న కార్యక్రమంను ఆయన పరిశీలించి బిఎల్ఓలకు తగు సూచనలు ఇచ్చారు. ఎన్యూమరేషన్ ఫారాల్లో ఎలాంటి తప్పులు లేకుండా ఓటర్ల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ప్రజలు కూడా ఏదేని సందేహాలు ఉంటే బిఎల్ఓలను సంప్రదించాలన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలు భర్తీ చేయని వారు బిఎల్ఓల ద్వారా నమోదు చేయించుకోవచ్చన్నారు. బిఎల్ఓలు కూడా ఎలాంటి పొరబాట్లకు తావివ్వరాదని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జిమ్‌దాము, సోమశేఖర్ పాల్గొన్నారు.

# పరిశోధనలతోనే సమాజాభివృద్ధికి పునాది

**- ది అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్.వినోద్‌భట్**



**చిత్తూరుహెల్త్, జూన్ 28 ప్రభాతవార్త:**

సమాజ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన పరిశోధనలు నిర్వహించి, వాటిని అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రచురించడం ద్వారా పరిశోధకులు విద్యారంగంలో విశిష్ట గుర్తింపు పొందగలరని ది అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్.వినోద్‌భట్ అన్నారు. ది అపోలో యూనివర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ రీసర్చ్ ఆధ్వర్యంలో 'ది డాక్టరల్ జర్నీ' ఎసెన్షియల్ స్కిల్స్ ఫ్రమ్ రీసెర్చ్ టు పబ్లికేషన్' అంశంపై ఆదివారం నిర్వహించిన నాణ్యమైన పరిశోధన, అంతర్జాతీయ ప్రచురణల వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిహెచ్‌డి పరిశోధన అనేది కేవలం డిగ్రీ సాధించే ప్రక్రియ మాత్రమే కాదని, సమాజానికి ఉపయోగపడే కొత్త విజ్ఞానంను సృష్టించే బాధ్యత అని అన్నారు. పరిశోధకులు శాస్త్రీయ దృక్పథంతో నైతిక విలువలు పాటిస్తూ పరిశోధనలు నిర్వహించాలన్నారు. అంతర్జాతీయ ప్రమాణాల జర్నల్స్‌లో పరిశోధనా వ్యాసాలను ప్రచురించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందే అవకాశాలు పెరుగుతాయన్నారు. తిరుపతి శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ ప్రొఫెసర్ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ నాణ్యమైన పరిశోధనలు సమాజ హితానికి ఉపయోగపడేలా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిజిగ్నేట్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నితిన్ ఎం.నాగర్కర్, రిజిస్ట్రార్ అనిల్‌కుమార్ ఎస్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ జగదీశన్, వర్క్‌షాప్ కన్వీనర్, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కె.భాస్కర్‌రెడ్డి, పరిశోధన విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జిబి హిమబిందు, వివిధ విభాగాల అధ్యాపకులు, పిహెచ్‌డి గైడ్‌లు, పిహెచ్‌డి పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# తోట పనితో ప్రశాంతత



కొన్ని దశాబ్దాలుగా ఆహారం కోసం మాత్రమే పెంచే ఇంటి తోట, ఆధునిక కాలంలో అలంకరణ ప్రాయంగానూ మారింది. ఏదేమైనప్పటికీ చిన్నాపెద్దా అంతా తోటపనిలో పాలుపంచుకుంటు న్నారు. గార్డెనింగ్‌తో శారీరక ప్రయోజనాలతో పాటు, మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని అధ్యయనాలూ చెబుతున్నాయి. మొక్కల చుట్టూ తిరుగుతూ పని చేయడం వల్ల మనకు తెలియకుండానే శరీరానికి చిన్నపాటి వ్యాయామం అయిపోతుంది. మట్టి తవ్వినప్పుడూ, వంగినపుడూ, మల్చ్ చేసేట ప్పుడు, తేలికపాటి బరువు ఎత్తడం వంటివి అన్నీ మన శరీరానికి ఎంతో మేలుచేస్తాయి. ఇంటి తోటలో సమయం గడపడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరంలో ఎక్కడైనా వాపులు ఉంటే తగ్గుతాయి కూడా.. స్వచ్ఛమైన గాలి పెరగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసన్ పేర్కొంటోంది. తోటపనివల్ల విటమిన్-డి శాతం పెరుగుతుంది. జీవక్రియ కూడా మెరుగవుతుంది. నాడీవ్యవస్థ బలంగా మారుతుంది. ఇది పిల్లల్లో ఎముకల అభివృద్ధికీ, పెద్దవారిలో ఎముకలను బలోపేతం చేయంలోనూ తోడ్పడుతుంది. అంతేనా ఆరు బయట, బాల్కనీ, పోర్టి కోల్లో తోటను పెంచేవారిలో సూర్య కాంతి కారణంగా మెలటోనిన్ ఉత్పత్తవు తుందట. తద్వారా సెరటోనిన్ ఉత్పత్తి పెరిగి నిద్రకు దోహదపడుతుంది. ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ (పియన్ఎయస్) ప్రకారం తోటమట్టి నుంచి వచ్చే పరిమళాలకు కూడా కొన్ని దీర్ఘకాలిక రోగాలను నియంత్రణ చేయగల శక్తి ఉందట. పెద్దపేగు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను అదుపులోఉంచుతుంది. తోటమట్టిలో ఉండే మంచి బ్యాక్టీరియా ఒత్తిడిని తగ్గిస్తుంది. □

# అందాన్ని లాక్ చేద్దాం..

స్కిన్‌కేర్.. ప్రస్తుతం చాలామంది అమ్మాయిల రొటీన్‌లో ఇది భాగం. ఈ క్రమంలో అనేక రకాల క్రీములు వాడుతుంటాం కదా! అయితే, ప్రస్తుతం నడుస్తోంది మాత్రం గ్లూటాథయోన్ ఉత్పత్తుల ట్రెండే.. చర్మాన్ని కాంతిమంతంగా చేయడంలో ఇదే కీలకం మరి.. శరీరం సహజంగా ఉత్పత్తిచేసే శక్తిమంతమైన యాంటీ ఆక్సిడెంట్ గ్లూటాథయోన్. ఇందులోని అమైనో ఆమ్లాలు, శరీరానికి హానిచేసే ఫ్రీ ర్యాడికల్స్‌ను తటస్థపరిచి, వృద్ధాప్య ఛాయలు రాకుండా చూస్తాయి. అంతేకాదు, చర్మానికి మంచి ఛాయ వచ్చేలానూ చేస్తాయి.



**ట్యాన్ తగ్గించి...** ఎన్ని సంరక్షణ పద్ధతులు పాటించినా సూర్యరశ్మి దాడి నుంచి తప్పించుకోవడం కష్టమే కదా! కాసేపు ఎండలో ఉన్నా సరే అతినీల లోహిత కిరణాలు చర్మ కణాలను దెబ్బతీసి, ట్యాన్ ఏర్పరుస్తాయి. ఇలాంటప్పుడు గ్లూటాథయోన్ ఉండే క్రీముల్ని మనం ఎంపిక చేసుకుంటే, శరీరంలో టాక్సిన్లను తొలగించి, క్లియర్ చర్మాన్ని అందిస్తుంది. చర్మంపై రక్షణ కవచంలా ఏర్పడి యూవీ కిరణాల నుంచి రక్షిస్తుంది.

**రిపేర్ చేసి...** వయసుపై బడే కొద్దీ చర్మం సాగే గుణాన్ని కోల్పోతుంది. అప్పుడూ మనకు ఉపయోగపడే మ్యాజిక్ క్రీమ్ ఇదే. ఎందుకంటే చర్మం ఎలాస్టిసిటీని కాపాడడంలో కొలాజెన్ పాత్ర కీలకం. శరీరంలో కొలాజెన్ తయారీకి గ్లూటాథయోన్ తోడ్పడుతుంది.

# సమాధానం చెప్పాల్సిందే..



**తల్లులకు చిన్న పిల్లలు అమ్మా నేనెక్కడి నుంచి వచ్చాను నీ పొట్టలో ఎందుకు న్నానంటూ అడుగుతారు. ఊహించని ఈ ప్రశ్నలకు ఏం చెప్పాలో అర్థం కాదు. ఈ సందర్భం దాదాపు ప్రతి తల్లికీ ఎదురవుతుంది. ఇబ్బందిగా ఉన్నా వారి వయసుకు తగ్గ సమాధానం చెప్పాల్సిందే.**

పిల్లలకు తమకెదురయ్యే ప్రతీదీ కొత్తగా, వింతగా కనిపిస్తుంది. సందేహాలెన్నో వస్తుంటాయి. వారడిగే ప్రతి ప్రశ్నకూ సమాధానం తెలిస్తేనే తృప్తి పడతారు. లేదంటే ఆ ప్రశ్నకు మరో ప్రశ్న వారి మెదడులో చేరి అయోమయానికి గురవుతారు. అందుకే ఎప్పటికప్పుడు వారి సందేహాలను తీర్చాల్సిందే. అవి వారి పాఠ్యాంశాలు, కథలు, వాటిలోని పాత్రలు, అంతరిక్షం, ఆహారం, ఆటలు వంటివి మాత్రమే అయితే ఇబ్బంది లేదు. మరికొంత ముందుకువెళ్లి వారి పుట్టుక గురించి, గర్భధారణ వంటివి ప్రశ్నిస్తే మాత్రం ఇబ్బంది అవుతుంది. ఆ వయసులో వారికి అవసరంలేనివి అడుగుతున్నరని కోప్పడి వాళ్ల నోరు మూయించొచ్చు. అయితే ఆ సందేహం వారి మనసు నుంచి దూరం కాదు. అది పెరిగి పెద్దదవుతుంది.

**ఎలా చెప్పాలంటే...** ఏడెనిమిదేళ్లలోపు చిన్నారులకైతే ఏదైనా కథ రూపంలో సమాధానమివ్వాలి. మరొకసారి మరింత సమాచారం చెబుతానని అక్కడితో సంభాషణను పూర్తిచేయొచ్చు. ఎనిమిదేళ్లు దాటిని ఆడపిల్లలకు సమాధానం తప్పనిసరి. కొన్ని విషయాలు అర్థం చేసుకోగలుగుతారు. విసుక్కోకుండా మృదువుగా వారికి కావాల్సినంత మేరకు సమాచారాన్నివ్వొచ్చు. అమ్మ గర్భంలో బిడ్డ ఎదుగుదల గురించి వివరించాలి. మరింత అవగాహన తెచ్చుకొనే వయసైతే ప్రసవం గురించీ వివరించొచ్చు.

**చనిపోవడమంటే చెప్పాలి..** అమ్మమ్మ, నాయినమ్మ, జేజమ్మ ఎందుకు చనిపోయారని, వారెక్కడికి వెళ్లారని కొందరు పిల్లలకు సందేహాలొస్తుంటాయి. పదేళ్లవారికైతే జీవితంలో చివరగా వచ్చేమృతువు గురించి మృదువుగా వివరించాలి. అంతకన్నా చిన్నపిల్లలను దేవుడి దగ్గరకెళ్లారని చెప్పి మరిపించొచ్చు. అలానే, అన్నయ్యకన్నా నేనెందుకు భిన్నంగా ఉన్నాననే సందేహం ఆడపిల్లలకొస్తుంది. ప్రతి ఒక్కరి శరీరానికి ప్రత్యేకత ఉందని చెప్పాలి. ఆడపిల్లల్లో ఆయా వయసుకు తగినట్లు శారీరకపరమైన మార్పులెలా వస్తాయో అవగాహన కలిగించాలి. పరిశుభ్రత ప్రాముఖ్యతనూ చెప్పి పాటించేలా చేయాలి. ఇవన్నీ పిల్లల్లో శారీరకంగా ఆరోగ్యాన్నే కాకుండా మానసిక పరిపక్వతనూ పెంచుతాయి. □

# సరిదిద్దాలి !

వృషపర్వుడు రాక్షసరాజు. ఆయన వద్ద పురోహితుడు శుక్రాచార్యుడు. రాకుమార్తె శర్మిష్ఠ, శుక్రాచార్యుని కుమార్తె దేవయాని. ఒక రోజు కొందరు చెలికత్తెలతో కలిసి శర్మిష్ఠ, దేవయాని వనవిహారానికి వెళ్లి ఒక కొలనులో స్నానం చేస్తుండగా పెద్ద సుడిగాలి వచ్చి వారి వస్త్రాలన్నీ చిందర వందరగా ఎగిసి పడ్డాయి. వారంతా నీళ్ళలో నుండి త్వరత్వరగా బయటికి వచ్చి ఎవరికి ఏ వస్త్రం దొరికితే దాన్ని ధరించారు. రాజకుమారి శర్మిష్ఠ దేవయాని దుస్తుల్ని ధరించింది. రాకుమారి శర్మిష్ఠ వస్త్రాలు ధరించటానికి ఇష్టపడని దేవయాని శర్మిష్ఠతో 'నేను బ్రాహ్మణ కన్యను, నీకు పూజ్యురాలను. నీవు కట్టిన మలిన వస్త్రాన్ని నేను కట్టుకోను అనింది. శర్మిష్ఠ కోపంతో, నా తండ్రి రాజు, నీ తండ్రి నా తండ్రిని ఆశ్రయించి బ్రతుకుతున్నాడు, అని అంటూ దేవ యానిని ప్రక్కన ఉన్న పాడుబడిన బావిలోకి తోసింది. వేటకై వచ్చిన యయాతి దేవయాని ని బావిలో నుంచి తీసి రక్షించి వెళ్లి పోయాడు. దేవయాని పట్టణంలోకి పోవటానికి ఇష్టపడక అక్కడే కూర్చొన్నది. విషయా న్నంతా తెలుసుకొని శుక్రాచార్యుడు వచ్చి, గొప్ప యజ్ఞాలు చేసిన వారికన్నా కోపం లేనివాడే ఉత్తముడు శర్మిష్ఠపై కోప్పడక ఇంటికి వెళదాం రా' అన్నాడు. వృషపర్వుడు వచ్చి దేవయానితో, ' నీ కోరికేమో చెప్పు, నెరవేరుస్తాను, అన్నాడు దేవయానితో శర్మిష్ఠతో కలిసి వేయి మంది దాసీలు కావాలని దేవయాని కోరింది. శర్మిష్ఠ ఆమెకు దాసి అయింది. వ్యాస భగవానుడు ఏ గొప్ప సత్యాన్ని, నీతిని నేర్పుతున్నాడో గమనించారా? కులాన్ని గూర్చి అహంకరించరాదు, హోదాను బట్టి విర్ర వీగరాదు, యజ్ఞ యాగాదులను చేయుట కన్నా కోపాల్ని వదలటం శ్రేష్ఠం. ఏ కులస్తులైనా, ఎంత అధికారమున్న వారైన కర్మ ఫలితాన్ని అనుభవించక తప్పదు. పిల్లలు తప్పువారిని సమర్థించక వృషపర్వుని వలె, శుక్రాచార్యుని వలె వారికి తగిన విధంగా బుద్ధి చెప్పి సరిదిద్దాలి. ఇలాంటి వందల కథలను మనకు అందిస్తుంది మహాభారతం. □

# ఇంట్లోనే వర్కవుట్ ..

**బరువు తగ్గే క్రమంలో ఆహారానికి ఎంత ప్రాధాన్యమిస్తామో..** వ్యాయామాలకూ అంతే ప్రాధాన్యమిస్తా. అయితే



ఇందుకోసం కొంతమందికి జిమ్‌కి వెళ్లే సమయం ఉండదు. మరికొందరు నలుగురిలో వ్యాయామాలు చేయడానికి ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటి వారి కోసం వర్చువల్ ట్రైనర్స్ అందుబాటులో ఉన్నారు అంటే.. వర్కవుట్ యాప్స్ ద్వారా సంబంధిత నిపుణుల సలహా మేరకు ఇంట్లోనే వ్యాయామాలు చేయడానికి ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటి వారి కోసం వర్చువల్ ట్రైనర్స్ అందుబాటులో ఉన్నారు అంటే. మర్కవుట్ యాప్స్ ద్వారా సంబంధిత నిపుణుల సలహా మేరకు ఇంట్లోనే వ్యాయామాలు చేయడమన్నమాట! 'హోమ్ వర్కవుట్' జిమ్ వర్కవుట్ ట్రాకర్.. వంటి వివిధ రకాల యాప్స్ మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లేదంటే కొంతమంది ఫిట్‌నెస్ నిపుణులూ ప్రత్యేకంగా యాప్స్ నక్రియేట్ చేసుకుంటారు. కొంత మొత్తం చెల్లిస్తే వాటిని డౌన్‌లోడ్ చేసుకొని వ్యాయామ చిట్కాలు పొందచ్చు. అయితే ఇక్కడ మనం చేసే వ్యాయామాల్ని బట్టి ఆయా జిమ్ పరికరాల్ని కొనుక్కోవడం మంచిది. ఇక కొంతమంది యూట్యూబ్ వీడియోలు చూస్తూ వర్కవుట్లు చేస్తుంటారు. కానీ కొన్ని రకాల వ్యాయామాల్ని నిపుణుల పర్యవేక్షణలోనే చేయాల్సి ఉంటుంది. కాబట్టి కొత్తగా వ్యాయామాలు ప్రారంభించే వారైనా లేదంటే అప్పటికే అలవాటున్న వారైనా.. సంబంధిత యాప్స్ డౌన్‌లోడ్ చేసుకొని లైవ్ సెషన్స్ ద్వారా ఎక్సర్‌సైజ్ మొదలు పెట్టడం సురక్షితం. □

# అన్నం పునుగులు

కావలసిన పదార్థాలు
అన్నం: కప్పు
బియ్యప్పిండి: పావు కప్పు
కొత్తిమీర: గుప్పెడు
అల్లం: చిన్న ముక్క
పచ్చిమిరపకాయలు: మూడు
కరివేపాకు: నాలుగు రెబ్బలు
బేకింగ్ సోడా: చిటికెడు
ఉప్పు: తగినంత
నూనె: వేయించడానికి సరిపడా

ముందుగా అన్నాన్ని మిక్సీలో వేసుకొని మెత్తగా మాష్ చేసుకోవాలి. బియ్యప్పిండిని ఇందులో కలుపుకోవాలి. కొత్తిమీర కరివేపాకులను సన్నగా తరుక్కోవాలి. అల్లం పచ్చిమిర్చిలను మిక్సీలో వేసి ముద్దగా చేసి పెట్టుకోవాలి. ఇప్పుడు వీటన్నింటితో పాటు తగినంత ఉప్పు కొద్దిగా బేకింగ్ సోడాలని మాష్ చేసిన అన్నం మిశ్రమానికి కలుపుకోవాలి. బేకింగ్ సోడా వేశాక ఆ పిండిని చేత్తో బాగా కలియ బెట్టాలి. దీనివల్ల పునుగులు బోలుగా వస్తాయి.



కలపడం పూర్తయ్యాక పొయ్యి మీద నూనె పెట్టి గుండ్రటి బంతుల్లా వచ్చేలా కడాయిలో పునుగులు వేసుకుంటే సమ్మర్‌లో వెరైటీ స్నాక్స్ సిద్ధమైపోతాయి. □



# 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47' విడుదల తేదీ ఖరారు

తెలుగు సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న క్రేజీ కాంబినేషన్ ఎట్టకేలకు వెండితెరపై సందడి చేయడానికి సిద్ధమైంది. విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో వస్తోన్న కుటుంబ కథా చిత్రం 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47' విడుదల తేదీ ఖరారైంది. ఈ చిత్రాన్ని అక్టోబర్ 2, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో భారీస్థాయిలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచేసింది. ఈ పోస్టర్ సినిమాలోని హృద్యమైన, ఉత్సాహభరితమైన ప్రపంచాన్ని పరిచయం చేస్తోంది. ఇందులో వెంకటేష్, శ్రీనిధి శెట్టి ఎంతో హుందాగా, ఆకర్షణీయంగా కనిపిస్తూ, ఆత్మీయ కుటుంబ కథకు అద్దం పట్టేలా ఉన్నారు. ఈ చిత్రం భావోద్వేగాలు, వినోదం, హృదయాన్ని హత్తుకునే క్షణాలతో నిండిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందని పోస్టర్ స్పష్టం చేస్తోంది. వెంకటేష్, త్రివిక్రమ్ కలయికలో వస్తున్న సినిమా కావడంతో ప్రకటన వచ్చినప్పటి నుంచే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. త్రివిక్రమ్ శైలిలో మనసును హత్తుకునే భావోద్వేగాలు, గుర్తుండిపోయే పాత్రలు, కట్టిపడేసే హాస్యం, అర్థవంతమైన కథనం కలగలిపి, ప్రేక్షకులకు సంపూర్ణమైన సినిమా అనుభూతిని అందించడానికి 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47 సిద్ధమవుతోంది. తన సహజమైన ఆకర్షణ, అద్భుతమైన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను అలరించే వెంకటేష్.. ఈసారి కూడా కుటుంబ విలువలతో కూడిన పాత్రలో అన్ని



వర్గాల ప్రేక్షకులను అలరించనున్నారు. ఈ చిత్రానికి అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. ఎస్. థమన్ సంగీతం అందిస్తుండగా, రవి కె. చంద్రన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరి స్తున్నారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, కెవిన్ కుమార్ యాక్షన్ సన్నివేశాల కొరియోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్నారు. తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత విజయవంత మైన కలయికలో ఒకటైన వెంకటేష్-త్రివిక్రమ్ కాంబో మరోసారి కలిసి వస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు తారా స్థాయిలో ఉన్నాయి. అక్టోబర్ 2, 2026న పండుగ సీజన్‌లో విడుదల కానున్న "ఆదర్శ కుటుంబం హౌస్ నం: 47" చిత్రం, ఒక పరిపూర్ణ కుటుంబ వినోదభరిత చిత్రంగా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. వెంకటేష్ ఆకట్టుకునే స్క్రీన్ ప్రజెన్స్, త్రివిక్రమ్ అద్భుతమైన కథాకథనం కలయికతో ఆవిష్కృతమయ్యే మ్యాజిక్‌ను చూడటానికి అభిమానులు, సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# 'నాగబంధం' గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది

## నిర్మాతలు కిషోర్ అన్నపురెడ్డి, నిశిత నాగిరెడ్డి



విరాట్ కర్ణ హీరోగా అభిషేక్ నామా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఎపిక్ అడ్వెంచర్ థ్రిల్లర్ 'నాగబంధం – ది సీక్రెట్ ట్రెజర్'. నిక్ స్టూడియోస్ బ్యానర్‌పై కిషోర్ అన్నపురెడ్డి, నిశిత నాగిరెడ్డి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈ చిత్రంలో నభా నటేష్, ఐశ్వర్య మీనన్, జగపతిబాబు, మహేష్ మంజ్రేకర్, రిషభ్ సాహ్నీ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జూలై 3న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. **నాగబంధం ప్రాజెక్టులోకి మీరు ఎలా వచ్చారు?** మేము సాఫ్ట్‌వేర్ కంపెనీని విజయవంతంగా నిర్వహించాం. అక్కడి నుంచి ఎగ్జిట్ అయిన తర్వాత బిజినెస్‌ను డైవర్సిఫై చేయాలనే ఉద్దేశంతో సినిమా పరిశ్రమను కూడా ఒక మంచి అవకాశంగా భావించాం. నాగబంధం కంటే ముందు మరో కథ విన్నాం. అది చాలా పెద్ద హీరోతో చేయాల్సిన భారీ ప్రాజెక్ట్. అయితే అప్పటికి మేము నిర్మాతలుగా నిరూపించుకోలేదు కాబట్టి ఆ అవకాశం రాలేదు. రవీందర్ రెడ్డి గారు అభిషేక్ నామా వద్ద ఉన్న స్క్రిప్ట్ గురించి చెప్పారు. అలా మేము అభిషేక్‌ని కలిశాం. ఆయన విజన్ మాకు చాలా నచ్చింది. పెద్ద స్థాయిలో సినిమా చేయాలనే ఆలోచనతో నాగబంధం మొదలైంది. మొదటి నుంచి క్రియేటివ్ ఫీల్డ్‌పై మాకు ఆసక్తి ఉంది. అయితే కేవలం పేరు కోసం మేము ఈ రంగంలోకి రాలేదు. సాఫ్ట్‌వేర్ రంగంలోనే మేము మంచి గుర్తింపు సంపాదించాం. **సినిమా అనేది రిస్కీ బిజినెస్ కదా?** రిస్క్ అనేది అన్ని రంగాల్లో ఉంటుంది. మేము స్టార్టప్ ప్రారంభించినప్పుడు ఆ ట్రెండ్ అసలు లేదు. అప్పట్లో బీటెక్ చేసి అమెరికా వెళ్లి మంచి ఉద్యోగం సంపాదించి స్థిరపడాలనే ఆలోచనే ఎక్కువగా ఉండేది. కానీ మేము ఆ ట్రెండ్‌ను బ్రేక్ చేశాం. ఐఐటీ గ్రాడ్యుయేట్స్ అయినప్పటికీ నాలుగేళ్ల పాటు ఎలాంటి ఆదాయం లేకుండా కష్టపడ్డాం. మాపై మాకు ఉన్న నమ్మకం ఈ స్థాయికి తీసుకొచ్చింది. అదే నమ్మకంతో సినిమా రంగంలో కూడా రిస్క్ తీసుకున్నాం. **విరాట్ కర్ణ, దర్శకుడిగా అభిషేక్ నామా ఇద్దరూ కొత్తవారే. ఇంత భారీ బడ్జెట్ పెట్టడానికి కారణం ఏమిటి?** మాకు కంటెంట్‌పై బలమైన నమ్మకం ఉంది. లార్జర్ దాన్ లైఫ్ మైథాలజికల్ కథతో సినిమా చేయాలనే ఆలోచన మొదటి నుంచే ఉంది. అభిషేక్ నామా ఇంతకుముందు డెవిల్ చిత్రానికి దర్శకత్వం వహించారు. హీరో కోసం వెతుకుతున్న సమయంలో విరాట్ కర్ణ ఈ పాత్రకు పర్ఫెక్ట్ అనిపించారు. ఈ సినిమా కోసం ఆయన అద్భుతంగా బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యి, ఎంతో అంకితభావంతో పనిచేశారు. **ఫైనల్ అవుట్‌పుట్ చూసి సంతృప్తిగా ఉన్నారా?** చాలా హ్యాపీగా ఉన్నాం. విజువల్స్ అన్నీ అద్భుతంగా వచ్చాయి. మేము పెట్టిన ప్రతి రూపాయి తెరపై కనిపించాలనే ఉద్దేశంతో ఈ సినిమాను నిర్మించాం. **ఇది డివోషనల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న సినిమా కదా... మీ వ్యక్తిగత జీవితంలో కూడా ఆధ్యాత్మికత ఉందా?** మేము ఆధ్యాత్మికతను విశ్వసించే వాళ్లం. ప్రతి రోజు శివుని అభిషేకంతోనే మా రోజు ప్రారంభమవుతుంది. కార్తీక పౌర్ణమి రోజున ఈ సినిమా చివరి షెడ్యూల్ షూటింగ్ జరిగింది. అదే రోజు 24 గంటల పాటు అభిషేకం జరిగింది. అదంతా శివుడు, అనంత పద్మనాభస్వామి ఆశీర్వాదంతోనే జరుగుతోందనే భావన కలిగింది. ఈ సినిమా కోసం వేసిన అనంత పద్మనాభస్వామి ఆలయ సెట్‌ను చూసిన ప్రతి ఒక్కరూ నిజమైన ఆలయానికి వచ్చిన అనుభూతి కలుగుతోందని చెబుతున్నారు. **ఈ సినిమా నిర్మాణంలో ఎదురైన సవాళ్లు ఏమిటి?** ఈ సినిమా కోసం భారీ సెట్లు నిర్మించాం. భారీ సెట్లు అంటే సహజంగానే ఖర్చులు పెరుగుతాయి. ఈ సినిమాలో ప్రతి పది నిమిషాలకు ఒక అద్భుతమైన విజువల్ కనిపిస్తుంది. అలాంటి విజువల్స్‌ను అవుట్‌డోర్‌లో పొందడం సాధ్యం కాదు. ప్రేక్షకులకు ఒక విజువల్ ఫీస్ట్ అందించాలనే ఉద్దేశంతో ప్రతి సెట్‌ను ఎంతో శ్రద్ధగా రూపొందించాం. **ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందా?** ఈ సినిమా మేము ఆశించిన స్థాయిలో విజయం సాధిస్తే కచ్చితంగా సీక్వెల్ రూపొందించే ఆలోచన ఉంది.

# 'హ్యాపీ జర్నీ' : టీజర్ లాంచ్



గుత్తా ప్రొడక్షన్స్, కమలాకర్ ఫిల్మ్ కార్పొరేషన్ సంయుక్తంగా నిర్మిస్తున్న హార్ట్‌వార్మింగ్ ఎమోషనల్ డ్రామా 'హ్యాపీ జర్నీ'. అభిరామ్ నాయుడు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈచిత్రం మహిళా భావోద్వేగాలకు ప్రధాన ప్రాధాన్యతనిస్తూ రూపొందుతోంది. బాలాజీ గుట్ట, కౌశిక్ రెడ్డి నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా, తరుణ్ రెడ్డి సహ నిర్మాత. ఏడుగురు మహిళల భావోద్వేగ ప్రయాణాలను ప్రధానంగా చూపించే ఈ చిత్రంలో అన్నపూర్ణమ్మ, ఆమని, యాంకర్ ఝాన్సీ, పాయల్ రాధాకృష్ణ, జినిషా అలీశెట్టి, రూపా శ్రీనివాస్, సునయన ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, పృథ్వీ దండమూడి, వంశీధర్ గౌడ్, రవి శివతేజ పైలా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో సీనియర్ నటి అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ.."ఇప్పటివరకు నేను చేసిన పాత్రలకు భిన్నంగా ఇందులో నా పాత్ర వుంటుంది. ఇది చాలా మంచి కథ. మనందరి కథ." అన్నారు. నటి ఆమని మాట్లా డుతూ.. 'హ్యాపీ జర్నీ' నిజంగానే ఒక హ్యాపీ జర్నీ. మేమందరం ఫ్రెండ్స్‌లా కలిసి ఈ సినిమా చేశాం. ఇది నాకు చాలా కొత్త అనుభవం' అన్నారు. నటి ఝాన్సీ మాట్లాడుతూ.. " ఏడుగురు మహిళలు ఒక ప్రయాణంలో కలిస్తే ఎంత సరదాగా ఉంటుందో, వారి మధ్య ఏర్పడే బంధం, భావోద్వేగాలు, కన్నీళ్లు ఎంత హృదయాన్ని తాకుతాయో ఈ సినిమా చూపిస్తుంది" అన్నారు. దర్శకుడు అభిరామ్‌నాయుడు మాట్లాడుతూ.."ఈ సినిమా జర్నీ చాలా ఆనందంగా సాగింది. మా జీవితాల్లో ఇది ఒక మరపురాని జ్ఞాపకంగా నిలిచిపోతుంది. టీజర్ చూస్తే ఇది అమ్మాయిల కోసం తీసిన సినిమా అనిపించొచ్చు. కానీ నిజానికి ఇది మగాళ్ల కోసంతీసిన సినిమా" అన్నారు.

# 'గుర్తుకొస్తున్నాయి' ట్రైలర్ విడుదల



యంగ్ ట్యాలెంటెడ్ విరాజ్ అశ్విన్ హీరోగా వినోద్ గాలి దర్శకత్వంలో శరత్ చంద్రనాయుడు నిర్మిస్తున్న సిరిస్ 'గుర్తుకొస్తున్నాయి'. యశశ్రీ రావు, రోహిణి హట్టంగడి, శివ నారాయణ నారిపెద్ది, ప్రియదర్శిని రామ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ రోజు మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లా డుతూ.. 'ఈరోజు భాగ్యరాజ్ మరణ వార్త చాలా బాధాకరం. ముందుగా ఆయనను స్మరించుకుంటూ మౌనం పాటిద్దాం. మన ఇండస్ట్రీలో నేను పని చేసిన గొప్ప సంస్థల్లో గీతా ఆర్ట్స్ ఒకటి' అన్నారు.హీరో సత్యదేవ్ మాట్లాడుతూ 'గీతా ఆర్ట్స్ నుంచి ధీరజ్, ఎస్‌కేఎన్, శరత్, బన్నీ వాసు... ఇలా ఎంతోమంది నిర్మాతలుగా రావడం, అందరూ సక్సెస్‌ఫుల్‌గా మంచి సినిమాలు చేయడం నిజంగా చాలా ఆనందంగా ఉంది' అన్నారు. హీరో విరాజ్ అశ్విన్ మాట్లాడుతూ..'ఈ ట్రైలర్ ఈవెంట్‌ను మేము ఎప్పటికీ మర్చిపోలేం. హీరో సత్యదేవ్‌కి, దర్శకుడు కరుణాకర్‌కి, బోయపాటి శ్రీనుకి, ఇక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు' అన్నారు. బన్నీ వాసు మాట్లాడుతూ.. 'మొన్న నా సినిమా లాంచ్ అయ్యింది. ఈరోజు ఉదయం మా బ్యాచ్‌లో సందీప్ తన సినిమాను ప్రారంభించాడు' అన్నారు. వంశీ నందిపాటి మాట్లాడుతూ..'శరత్ జీవితంలో ముందుకు వెళ్లాలనే తపన ఉన్న వ్యక్తి. ఈరోజు తను ఈ సిరీస్‌తో నిర్మాతగా రావడం చాలా ఆనందంగా ఉంది' అన్నారు.నిర్మాత శరత్ చంద్ర నాయుడు మాట్లాడుతూ.. 'గుర్తుకొస్తున్నాయి' గురించి చెప్పాలంటే నాకు చాలా విషయాలు గుర్తుకొస్తున్నాయి. ముందుగా అల్లు అర్జున్‌కి థాంక్స్ చెప్పాలి. నేను మొదట ఆయన వద్ద సోషల్ మీడియా హ్యాండిల్ చేశాను. తర్వాత పీఆర్‌గా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పనిచేశాను' అన్నారు. మైత్రి మూవీమేకర్స్ నిర్మాత రవి మాట్లాడుతూ.. 'గుర్తుకొస్తున్నాయి' అనే టైటిల్ చూడగానే ఒక పాజిటివ్ వైబ్‌వచ్చింది. గీతా ఆర్ట్స్, ఈటీవీ విన్ రెండూ ప్రతిష్టాత్మక సంస్థలు. అలాంటి రెండు సంస్థలనుంచివస్తున్న ఈసిరీస్ తప్పకుండా విజయం సాధిస్తుందని నమ్ముతున్నాను' అన్నారు.

# 'హైకూ' చిత్రీకరణ పూర్తి



'కోర్ట్' సినిమా హీరోయిన్ శ్రీదేవి లేటెస్ట్ మూవీ 'హైకూ'. ఈ బహుభాషా చిత్రంలో శ్రీదేవితో పాటు ఏగన్, 'మిన్నల్ మురళి' మూవీ ఫేమ్ ఫెమినా జార్జ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై డా. డి. అరుళానందు, మాథేవో అరుళానందు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. యువరాజ్ చిన్నసామి కథ, దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నాలుగు షెడ్యూళ్లలో 90 రోజుల చిత్రీకరణతో మొత్తం షూటింగ్ పూర్తయ్యింది. డైరెక్టర్ యువరాజ్ చిన్నసామి మాట్లాడుతూ, 'హైకూ' సినిమాను అనుకున్న ప్లానింగ్ ప్రకారం పూర్తి చేశాం. ఇది మా ఎంటైర్ టీమ్‌కు చాలా ఎమోషనల్, హ్యాపీ మూమెంట్. కథను నమ్మి నాకు పూర్తి క్రియేటివ్ ఫ్రీడమ్ ఇచ్చిన మా నిర్మాతలు డా. డి. అరుళా నందుగారికి, మాథేవో అరుళానందు గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు" అన్నారు. నిర్మాతలు డా. డి. అరుళానందు, మాథేవో అరుళానందు మాట్లాడుతూ, 'హైకూ' సినిమా మొత్తం చిత్రీకరణ పూర్తయ్యింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభమయ్యాయి' అన్నారు.

29-6Pg8:29-6Pg8.qxd 6/28/2026 11:09 PM Page 1





ఆదివారం హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తుతున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

# హిమాయత్‌సాగర్ గేటు ఎత్తివేత

## ఇన్‌ఫ్లో 60 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 339 క్యూసెక్కులు

**నార్సింగి, జూన్ 28 ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరం శివారుల్లో ఉన్న హిమాయత్ సాగర్ జలాశయం నిండుకుండగా మారింది. ఇటీవల కురిసిన వర్షానికి కొంత కొత్తనీరు రావడంతో ఈ జలాశయం నీటిమట్టం ప్రస్తుతం 1762,25 అడుగులకు చేరకుంది. పూర్తి మట్టం 1763.50.అడుగులు. మరో 1.25.అడుగుల నీరువస్తే పూర్తిస్థాయికి చేరుకుంటుంది. గత సంవత్సరం వర్షాకా లంలో జంట జలాశయాలగేట్లు ఎత్తడం వలన రాజధాని హైదరాబాద్ నగరంలోని ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్తలో భాగంగా ఆదివారం సాయంత్రం జలమండలి ఉన్నతాధికారుల ఆదేశాలతో 8వ నెంబర్ గేటును ఎత్తి ఈసీ వాగులోకి నీటిని వదిలిపెట్టారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ గేటుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈసీ వాగులోకి 339 క్యూసెక్కుల నీటిని వదిలిపెట్టారు. ఇంత ఆగమేఘాల మీద ఎందుకు నీటిని వదులుతున్నారని స్థానికులు గుసగుసలాడారు. మరో జలాశయం గండిపేట పూర్తిస్థాయి నీటి మట్టం 1790 అడుగులు కాగా ప్రస్తుతం 1784.15 అడుగుల నీరుంది. మరో 6 ఫీట్ల కొత్త నీరు వస్తే ఈ జలాశయంగేట్లు ఎత్తుతారు. కృష్ణా, గోదావరి, మంజీర ప్రాజెక్టుల నీటిని నగర ప్రజలకు సరఫరాచేస్తుండడం వలన ఈ జంట జలాశయాల నీటిని ఎక్కువగా సరఫరా చేయడంలేదు. ఫలితంగా వేగంగా ఈ జలాశయాలు నిండిపోతున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేం దర్‌గౌడ్, చైర్మన్లు మల్లేష్, వేణుగౌడ్, మాజీ సర్పంచ్ హరికృష్ణ, అంతారం నరేష్, దొబ్బ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం బాగ్ లింగంపల్లిలో నిర్వహించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ సదస్సు లో పాల్గొన్న పూర్వ న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్, జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ , పూర్వ డీజీపీ, ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ సమన్వయకర్త జె.పూర్ణచందర్ రావు తదితరులు

# అన్ని కులాల పాలన రావాలి

## పూర్వ న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్, జెఏసి చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ పిలుపు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 28 ప్రభాతవార్త :** తెలంగాణలో కొన్ని కులాల పాలన పోయి, అన్ని కులాలకూ ప్రాతినిధ్యం ఉన్న పాలన రావాలని, అది బీసీ, ఎస్సీ,ఎస్టీ జేఏసీ ద్వారానే బహుజనులకు రాజ్యాధికారం ముమ్మాటికీ సాధ్యమవుతుందని పూర్వ న్యాయమూర్తి, బీసీ జాతీయ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్ అన్నారు. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొన్ని కులాల పాలనకు బదులుగా అన్ని కులాలకు సమాన అవకాశాలు కల్పించే పాలన రావాల్సిన అవసరం ఉందని ఈశ్వరయ్య గౌడ్ పేర్కొన్నారు. పూర్వ డీజీపీ, ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ సమన్వయకర్త జె.పూర్ణచందర్ రావు మాట్లాడుతూ భారతదేశంలో ప్రాంతాలు, మతాలు, భాషల కంటే కుల ఆధిప త్యమే రాజకీయ అధికారాన్ని నిర్ణయిస్తున్న ప్రధాన అంశమని, ఈ వాస్తవాన్ని బహుజన సమాజానికి విస్తృతంగా వివరించి రాజకీయ చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ అగ్ర కుల భూస్వామ్య పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీలు నిరంతరం బలిపశువుల వుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహనీయుల ఆశయాలు, ఆలోచనల రథాన్ని తెలంగాణలో ముందుకు నడిపించేందుకే ఈ జేఏసీ ఆవిర్భవించిందన్నారు. సమ్మక్కసారలమ్మ, సర్వాయి పాపన్న గౌడ్, పండగ సాయన్న, కొండా లక్ష్మణ్ బాపూజీల ఆత్మ గౌరవ జెండాని, బహుజన రాజ్యాధికార అజెండాని పునర్నిర్మించడమే జేఏసీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సదస్సులో పలువురు బహుజన సంఘాల నాయకులు, సదస్సులో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, బిసి ఎస్సి, ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాఘవేంద్ర ముదిరాజ్, ప్రొఫెసర్ నాగం కుమారస్వామి, ప్రొఫెసర్ రామయ్య యాదవ్, రాము యాదవ్, అహ్మద్ పాషా, పూసల సాయిబాబా, హై కోర్ట్ న్యాయ వాదిరఘునాథ్,



మంత్రి పొన్నం ప్రభాకర్‌తో సమావేశమైన రాజ్యసభ సభ్యుడు ఆర్.క్రిష్ణయ్య

# కొత్తగా 120హాస్టళ్లు, 150 గురుకులాలు మంజూరు చేయాలి

## బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలో విపరీతమైన డిమాండ్ ఉన్నందున కొత్తగా 120 బీసీ కాలేజీ హాస్టళ్లను, మరో 150 బీసీ గురుకుల పాఠశాలలను తక్షణమే మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాంపల్లిలోని బీసీ సంక్షేమ భవన్‌లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్.కృష్ణయ్య నేతృత్వంలోని బీసీ నాయకుల బృందం సమావేశమై పలు విజ్ఞప్తులతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీ జనాభా 52 శాతానికి పైగా ఉన్నప్పటికీ దానికి తగినట్లుగా గురుకులాలు, హాస్టళ్ల వసతి లేదన్నారు. హాస్టల్ సీట్లు దొరకక వేలాది మంది గ్రామీణ విద్యార్థులు ప్రైవేట్ హాస్టళ్ల ఫీజులు భరించలేక చదువులు మానేసే పరిస్థితి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించి హైదరాబాద్ జిల్లాలో 20, మహ బూబ్‌నగర్‌లో 12, వరంగల్‌లో 12, నల్గొండలో 12, కరీం నగర్‌లో 12, రంగారెడ్డిలో 12, సంగారెడ్డిలో 10, వికారాబాద్‌లో 10, మేడ్చల్‌లో 10, ఖమ్మం జిల్లాలో 10 చొప్పున బాలబాలికల హాస్టళ్లను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం కొనసాగుతున్న బీసీ గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల డిమాండ్‌కు అనుగుణంగా 5, 6, 7, 8 తరగతుల్లో అదనపు సెక్షన్లను ప్రారం భించాలని సూచించారు. అలాగే, సాధారణ జూనియర్ కాలేజీల్లో క్లాసుకు 40 మంది చొప్పున సీట్లు కేటాయిస్తుంటే, బీసీ గురుకులాల్లో మాత్రం కేవలం 30 సీట్లే ఇస్తున్నారని, దీన్ని 40కి పెంచాలని కోరారు. సాధారణ కాలేజీల్లో ఒక్కో గ్రూపునకు 160 సీట్లు ఉంటే, బీసీ గురుకుల కాలేజీలకు 80 సీట్లే కేటాయించడం అన్యాయమన్నారు. ఈ ఏడాది గురుకులాల్లో 10వ తరగతి, ఇంటర్ ఫలితాలు 99 శాతం రావడంతో సీట్లకు డిమాండ్ భారీగా పెరిగిందని, లక్షలాది మంది దరఖాస్తు చేసుకుంటున్నా వేల మందికి మాత్రమే సీట్లు వస్తున్నాయని పేర్కొన్నారు.

**ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటా : మంత్రి పొన్నం:** బీసీ నాయకుల విజ్ఞప్తులపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి కొత్త హాస్టళ్ల మంజూరుతో పాటు గురుకులాల్లో అదనపు సెక్షన్లు, సీట్ల పెంపునకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# భూగర్భ జలాలకు కాలుష్యం ముప్పు



## దేశంలో తెలంగాణ మూడో స్థానం

### సురక్షిత తాగునీరు సరఫరాలో విఫలం

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా భూగర్భ జలమట్టాల్లో మార్పులు చోటు చేసుకున్నప్పటికీ, పలు జిల్లాల్లో సురక్షితమైన తాగునీటిని అందించడంలో విఫలమైంది. అధిక వర్షపాతం, బలమైన రీఛార్జ్ కారణంగా పర్యవేక్షించిన 98శాతం బావులలో భూగర్భ జలాల పరిస్థితి మెరుగుపడినప్పటికీ, పలు జిల్లాల్లో ఫ్లోరైడ్, నైట్రేట్ కాలుష్యం ఇంకా కొనసాగుతున్నట్లు భూగర్భజలశాఖ తాజా అంచనాలో వెల్లడైంది. ఈ నివేదిక ప్రకారం మంచిర్యాల జిల్లాలో ఫ్లోరైడ్ స్థాయిలు గరిష్టంగా లీటరుకు 13.9మిల్లీగ్రాములుగా, నిజామాబాద్‌లో 697 మిల్లీ గ్రాములు, కామారెడ్డి జిల్లాలో లీటరు నీటికి 683 మిల్లీ గ్రాములుగా నమోదయ్యాయి. ప్రపంచ రోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం, త్రాగునీటిలో ఫ్లోరైడ్ అనుమతించదగిన పరిమితి లీటరు నీటిలో 1.5 మిల్లీ గ్రాములు, నైట్రేట్ 50 మిల్లీ గ్రాములుగా ఉండాలి. జలశక్తి మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం, తెలంగాణలోని 28 జిల్లాల్లో ఫ్లోరైడ్ అధికంగా ఉండగా, రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 32 జిల్లాల్లో నైట్రేట్ సురక్షిత పరిమితులను మించిపోయింది. దీంతో నైట్రేట్ కాలుష్యం విషయంలో తెలంగాణ దేశంలో మూడవ అత్యంత అధ్వాన్నమైన రాష్ట్రంగా నిలిచింది.

## 28 జిల్లాల్లో ఫ్లోరైడ్, 32 జిల్లాల్లో నైట్రేట్

### రసాయనం, ఎరువులు, వ్యవసాయ వ్యర్థాలతో ముప్పు

రుతుపవనాలకు ముందు, తరువాత కాలంలో సేకరించిన 2,200కు పైగా భూగర్భ జల నమూనాల ఆధారంగా జరిపిన అంచనాలో, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఫ్లోరైడ్, నైట్రేట్, లవణీయత వల్ల కాలుష్యం ఉన్నట్లు తేలింది. ప్రధానంగా ఫ్లోరైడ్ కాలుష్యం తెలంగాణ యొక్క అత్యంత ముఖ్యమైన భూగర్భజల నాణ్యత ఆందోళనలలో ఒకటిగా ఉంది. ప్రభావిత జిల్లాల్లో నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హన్మకొండ, జనగాం, కొత్తగూడెం, నాగర్‌కర్నూల్, మహబూబ్ నగర్‌లోని కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. వర్షాకాలం ముందు కాలంలో ఆసిఫాబాద్ జిల్లాలో లీటరుకు 0.01 మిల్లీ గ్రాముల నుండి మంచిర్యాలలో 13.9 మిల్లీ గ్రాముల వరకు ఫ్లోరైడ్ సాంద్రతలు ఉన్నాయి. ఇక నైట్రేట్ కాలుష్యం మరింత విస్తృతంగా ఉంది, దాదాపు ప్రతి జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో దీని స్థాయిలు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. రసాయన ఎరువుల మితిమీరిన వాడకం, వ్యవసాయ వ్యర్థాలు, మురుగునీటి లీకేజీ మరియు మురుగునీటి చొరబాటు వంటి మానవ కార్యకలాపాలే దీనికి ప్రధాన కారణాలని నిపుణులు పేర్కొంటున్నారు.

ఫ్లోరైడ్ కాలుష్యా నికి ప్రధానంగా తెలంగాణ భూగర్భ నిర్మాణమే కారణమని నివేదిక పేర్కొంది. రాష్ట్రంలో దాదాపు 81 భూభాగం గ్రానైట్లు, గ్నైస్‌లు, స్కిస్ట్‌లు, క్వార్ట్‌జైట్‌లు, దక్కన్ బసాల్ట్‌లతో సహా గట్టి శిలా నిర్మాణాలతో నిండి ఉంది. ఈ నిర్మా ణాలలో నిల్వ ఉన్న భూగర్భ జలాలు ఫ్లోరైడ్ కలిగిన ఖనిజాలతో దీర్ఘకాలం పాటు సంపర్కం లో ఉండటం వల్ల, కాలక్రమేణా ఫ్లోరైడ్ భూగర్భ జల పొరలలోకి కరిగిపోతుంది. కేవలం భూగర్భ జలాల లభ్యతను మెరుగుపరచడం మాత్రమే సురక్షితమైన తాగునీటికి హామీ ఇవ్వలేదని పర్యావరణ నిపుణులు హెచ్చరించారు. నిరంతర భూగర్భ జల నాణ్యత పర్యవేక్షణ, మెరుగైన ఎరువుల నిర్వహణ, రీఛార్జ్ జోన్‌ల పరిరక్షణ, ఫ్లోరైడ్, నైట్రేట్ ప్రభావిత ప్రాంతాలలో లక్షిత చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని రెయిన్ వాటర్ ప్రాజెక్ట్ వ్యవస్థాపకురాలు కల్పనా రమేష్ అన్నారు.

# రేపు ఇఏపిసెట్ ఫలితాలు విడుదల

**విజయవాడ,జూన్ 28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న ఏపీ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలు ఈనెల 30న విడుదల కానున్నాయి. ఈ మేరకు ఉన్నత విద్యామండలి ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటన మేరకు మంగళవారం ఉదయం 11 గంటలకు విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఈఏపీసెట్ ఫలితాలు విడుదల చేయనున్నారు.మే 12 నుంచి 20 వరకు ఆన్‌లైన్ విధానంలో రేపు ఈఏపీసెట్ నిర్వహించారు.ఈ ఏడాది ఈఏపీసెట్‌కు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3.29లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో ఎంపీసీ స్ట్రీమ్‌లో 2.5 లక్షల మంది విద్యార్థులు, బైపీసీలో 70,929 మంది పరీక్షరాశారు. ఈ పరీక్షలకు సంబంధించిన ప్రిలిమినరీ కీ మే 25న విడుదల చేశారు. ఇక షెడ్యూల్ ప్రకారం ఫలితాలు జూన్ 1న ఫలితాలు విడుదల కావాల్సి ఉంది. అయితే ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు రాసిన ఇంప్రూవ్‌మెంట్, సీబీఎస్ఈ రివ్యాల్యూయేషన్ ఫలితాల కారణంగా ఫలితాల విడుదల రెండు సార్లు వాయిదా పడింది. ఈ రెండు అడ్డంకులు తొలగిపోవడంతో ఈఏపీసెట్ ఫలితాల విడుదలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈఏపీసెట్‌లో ఇంటర్ మార్కులకు 25 వెయిటేజీ ఉంటుంది. ర్యాంకులు కేటాయించాలంటే ఇంటర్మీడియట్ మార్కులూ తప్పనిసరి. ఈ కారణంగానే విద్యార్థులు నష్టపోకూడదని ఇంప్రూవ్‌మెంట్ ఫలితాలు వచ్చేంత వరకు ఈఏపీసెట్ ఫలితాలను వాయిదా వేసింది. ఎట్టకేలకు ఫలితాలు వెలువడనుండటంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో వచ్చిన ర్యాంకు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్, అగ్రి, ఫార్మా కాలేజీల్లో సీట్లు కేటాయిస్తారు.

# రికార్డు స్థాయి ఎండలతో ఐరోపా ఉక్కిరి బిక్కిరి

## ఫ్రాన్స్‌లో వారంలోనే అదనంగా వెయ్యి మంది మృతి



**ప్యారిస్,జూన్ 28:** యూరప్‌ను రికార్డు స్థాయి వడగాడ్పులు తీవ్రస్థాయిలో ప్రభావితం చేస్తున్నాయి. ఫ్రాన్స్‌లో గత వారం నమోదైన తీవ్ర ఉష్ణోగ్రతల కారణంగా అదనంగా సుమారు వెయ్యి మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆ దేశ ప్రజారోగ్య సంస్థ వెల్లడించింది. మరోవైపు, ప్రపంచ ఆరోగ్య సంస్థ యూరప్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా వేడెక్కుతున్న ఖండంగా మారిందని హెచ్చరిస్తూ, ప్రజల రక్షణ కోసం ప్రభుత్వాలు అత్యవసర చర్యలు చేపట్టాలని సూచించింది. వారాంతంలో యూరప్‌లోని పలు దేశాల్లో ఎన్నడూ లేని విధంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జర్మనీలో అడవి మంటలు చెలరేగగా, రాజధాని బెర్లిన్‌లో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు పోలీసులు వాటర్ కానన్లతో చల్లని నీటిని పిచికారీ చేశారు. ప్రస్తుతం ఈ హీట్‌వేవ్ తూర్పు యూరప్ వైపు కదులుతోంది. జర్మనీలో పోలాండ్ సరిహద్దుకు సమీపంలోని నైసెముండే ప్రాంతంలో వరుసగా మూడో రోజు కొత్త ఉష్ణోగ్రత రికార్డు నమోదైంది. అక్కడ గరిష్ఠంగా 41.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. చెక్ రిపబ్లిక్‌లోనూ చరిత్రలోనే అత్యధికంగా 41.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. యూరప్‌కు చెందిన శాస్త్రవేత్తల బృందం వరల్డ్ వెదర్ అట్రిబ్యూషన్ విడుదల చేసిన తాజా అధ్యయనం ప్రకారం, గత వారం నమోదైన ఈ తీవ్ర ఉష్ణోగ్రతలు, అధిక తేమ పరిస్థితులు వాతావరణ మార్పులు లేకుండా సంభవించే అవకాశం లేదని స్పష్టం చేసింది. ఐదు దశాబ్దాల క్రితం ఇటువంటి పరిస్థితులు దాదాపు లేవని, ప్రస్తుతం ఇవి 20 ఏళ్ల క్రితంతో పోలిస్తే 200 రెట్లు ఎక్కువగా సంభవించే అవకాశముందని అధ్యయనం వెల్లడించింది.

**ఫ్రాన్స్‌లో ఒక్కసారిగా పెరిగిన మరణాలు**

ఫ్రాన్స్‌లో హీట్‌వేవ్ తీవ్రత అత్యధికంగా ఉన్న రోజుల్లో మరణాల సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. ముఖ్యంగా పారిస్ ప్రాంతంలో ఇళ్లలోనే మరణించిన వారి సంఖ్య గణనీయంగా అధికమైంది. బుధవారం ఒక్కరోజే 1,200 మందికిపైగా మరణించగా, ఆ తర్వాతి రెండు రోజుల్లో రోజుకు 1,400 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. సాధారణంగా ఏప్రిల్, మే నెలల్లో రోజుకు 900 నుంచి వెయ్యి మరణాలు మాత్రమే నమోదయ్యేవని అధికారులు తెలిపారు. మూడు రోజుల్లోనే కనీసం వెయ్యి అదనపు మరణాలు సంభవించినట్లు ప్రజారోగ్య సంస్థ అంచనా వేసింది. తీవ్ర ఉష్ణోగ్రతల హెచ్చరికలు జారీ చేసిన ప్రాంతాల్లోనే మరణాలు ఎక్కువగా నమోదయ్యాయి. హీట్‌వేవ్ గరిష్ఠ స్థాయిలో ఉన్న సమయంలో ఫ్రాన్స్‌లో దాదాపు మూడు వంతుల ప్రాంతాలు రెడ్ అలర్ట్ పరిధిలో ఉండగా, మొత్తం మరణాల్లో 85 శాతం మంది 65 ఏళ్లు దాటిన వృద్ధులేనని వెల్లడించింది.

**ప్రపంచ ఆరోగ్యసంస్థ హెచ్చరిక**

ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ గ్రాబ్రియేసస్ మాట్లాడుతూ, ప్రపంచ సగటుతో పోలిస్తే యూరప్ రెండు రెట్లు వేగంగా వేడెక్కుతోందన్నారు. ప్రస్తుతం దాదాపు 15 కోట్ల మంది వడగాడ్పుల ప్రభావంలో జీవిస్తున్నారని, వందలాది మంది మరణించారని, పాఠశాలలు మూతపడగా విద్యుత్ వ్యవస్థలపై తీవ్ర ఒత్తిడి ఏర్పడుతోందని తెలిపారు.వాతావరణ మార్పుల కారణంగా ఒకప్పుడు తరంలో ఒక్కసారి మాత్రమే సంభవించే హీట్‌వేవ్‌లు ఇప్పుడు దాదాపు ప్రతి ఏడాది కనిపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. జూన్ 21 నుంచి ఇప్పటివరకు యూరప్‌లో అధిక ఉష్ణోగ్రతలతో సంబంధం ఉన్న 1,300కుపైగా అదనపు మరణాలు నమోదైనట్లు తెలిపారు. యూరప్‌లోని ఇళ్లు, కార్యాలయాలు, పాఠశాలలు ఇలాంటి ఉష్ణోగ్రతలను తట్టుకునేలా నిర్మించబడలేదు“ అని హెచ్చరిస్తూ, ముందస్తు ప్రణాళికలు, నివారణ చర్యలు, ఆరోగ్య వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని సభ్య దేశాలకు సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి, ఆరుగురికి గాయాలు

**చిట్యాల రూరల్, జూన్ 28, ప్రభాతవార్త :** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ శివారులోని బతుకమ్మ కుంట సమీపంలో జాతీయ రహదారి65పై ఆదివారం జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో ఆరుగురు గాయపడ్డారు. చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపిన వివ రాల ప్రకారం, హైదరాబాద్ నుంచి చిట్యాల వైపు వస్తున్న డీమ్యాక్స్ విక్రాస్ వాహనాన్ని వెనుక నుంచి వస్తున్న ఇన్నోవా కారు బతుకమ్మకుంట సమీపంలోని మూల మలుపు వద్ద ఢీకొట్టింది. దీంతో డీమ్యాక్స్ వాహనం టైర్ పేలి అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి ఎదురువైపు రోడ్డులోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో చిట్యాల నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కియా కారు, స్విఫ్ట్ డిజైర్ కార్లను ఢీకొట్టడంతో పాటు వెనుక వస్తున్న ద్విచక్ర వాహనాన్ని కూడా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి. కియా కారు పల్టీలు కొడుతూ రహదారిపై నిలిచిపోయింది. ఈ ప్రమాదంలో స్విఫ్ట్ డిజైర్ కారులో ప్రయాణిస్తున్న నార్కట్‌పల్లి మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన కసిరెడ్డి దేవేందర్‌రెడ్డి (52), దేప సరిత (48) మృతి చెందారు. ప్రమాద సమయంలో స్విఫ్ట్ డిజైర్ కారును దేవేందర్‌రెడ్డి నడుపుతుండగా, వెనుక సీటులో ప్రయాణిస్తున్న సరిత అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. అదే కారులో ప్రయాణిస్తున్న శ్రీనివాస్ రెడ్డి, కసిరెడ్డి మంజుల, యాపాల మమత గాయపడగా, కియా కారులో ప్రయాణిస్తున్న మరో ఇద్దరికి కూడా గాయాలయ్యాయి. క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదం కారణంగా జాతీయ రహదారి65పై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. కార్లలో చిక్కుకున్న వారిని స్థానికులు, పోలీసులు బయటకు తీసి సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం క్రేన్ల సహాయంతో ప్రమాదానికి గురైన వాహనాలను రహదారి నుంచి తొలగించి ట్రాఫిక్‌ను పున రుద్ధరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# సముద్ర స్నానానికి వెళ్లిన ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), జూన్ 28 ప్రభాతవార్త:** శ్రీకాకుళంజిల్లా సంతబొమ్మాళి మండలం భావనపాడు సముద్రపుబీచ్‌లో ఆదివారం ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు స్నానానికి వెళ్లి మృతి చెందారు. టెక్కలి ఐతం ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న ఏడుగురు విద్యార్థులు భావనపాడు వెళ్లి సముద్రంలో స్నానానికి దిగారు. వీరిలో విశాఖపట్నంజిల్లా కశింకోటకు చెందిన గోరివుంకల అగస్త్య (19), విజయనగరం జిల్లా మెరక ముడిదాం గ్రామానికి చెందిన సారపెంట యశ్వంత్ (18) సముద్రంలో అలల ఉధృతికి కొట్టుకుపోయి మృతిచెందారు. ఈ ఇద్దరిలో భావనపాడుసముద్రపు ఒడ్డుకు ఓ విద్యార్థి మృతదేహం చేరగా,వజ్రపుకొత్తూరు మండలం అల్లాడ సముద్రపు ఒడ్డుకు మరో విద్యార్థి మృతదేహం కొట్టుకు వచ్చింది.మరో విద్యార్థి జజ్జన అభిలాష్ కెరటాలలో కొట్టుకుని ఉక్కిరిబిక్కిరి అవుతున్న సమయంలో మెరైన్ పోలీసులు ప్రాణాలతో ఒడ్డుకు తీసుకునివచ్చి రక్షించారు. నౌపడఎస్సై నారాయణ స్వామి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అమరావతికి పరిరక్షణ కమిటీ రావడం వెనుక కుట్ర

## రాజధాని రైతుల ఆరోపణ

**విజయవాడ,జూన్ 28,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతికి వైసీపీ సీఆర్డీఏ పరిరక్షణ కమిటీ రావడం,అనుసరణగా జరిగిన ఘటనకు వెనుక కుట్రకోణం దాగి ఉందని రాజధాని రైతులు ఆరోపించారు. అమరావతి అభివృద్ధిని అడ్డుకోవడమే వైసీపీ లక్ష్యమని ఆక్షేపించారు.రాజధాని నిర్మాణాన్ని నిలిపివేయడానికి వైసీపీ నేతల కుట్రలు నేటికీ జరుగుతున్నాయని మండిపడ్డారు. ఆదివారం అమరావతిలోని మందడంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి రాజధాని రైతులు పలు కీలక విషయాలు వెల్లడించారు. అన్నదాతల ప్రయోజనాలకు వైసీపీ నేతలు వ్యతిరేకంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. అమరావతి అభివృద్ధి కొందరికి ఇష్టం లేదని చెప్పుకొచ్చారు. అమరావతిలో మాజీ మంత్రి పేర్ని నాని ఇతర వైసీపీ ముఖ్య నేతల పర్యటనపై తాము అభ్యంతరం తెలిపామన్నారు. తమను వైసీపీ రెచ్చగొట్టొద్దని పేర్కొన్నారు. అవసరమైతే కొత్త తరహా ఉద్యమానికి తాము సిద్ధమని స్పష్టం చేశారు. అమరావతి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

అవసరమైతే 10 వేల మంది రైతులతో తాడేపల్లి ప్యాలెస్‌ను, వైసీపీ కార్యా లయాలను ముట్టడిస్తామని వార్నింగ్ ఇచ్చారు. 1631 రోజుల ఉద్యమంలో వైసీపీ నాయకులు ఎందుకు తమను పరామర్శించలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు కవ్వింపు చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు.తమపై టీడీపీ వారు దాడి చేశారనే ఆరోపణలు అవాస్తవమని అమరావతి రైతన్నలు అన్నారు. రాజధానిపై వైసీపీ కుట్రలు కొనసాగితే గట్టిగా బదులిస్తామని అమరావతి రైతులు హెచ్చరించారు.

# రూ.20 కోట్లు ఇవ్వకపోతే లేపేస్తాం: బిష్ణోయ్‌గ్యాంగ్ వార్నింగ్



**ముంబయి,జూన్ 28:** బాలీవుడ్ దర్శకుడు రోహిత్ శెట్టికి గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి తీవ్రమైన హెచ్చరికలు అందాయి. రూ. 20 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దుండగులు ఒక ఆడియో క్లిప్ పంపారు. ఈ ఘటన బాలీవుడ్‌లో తీవ్ర కలకలం రేపింది. కొద్ది నెలల క్రితం ఆయన ఇంటిపై కాల్పులు జరిగిన నేపథ్యంలో ఈ తాజా పరిణామం ఆందోళన కలిగిస్తోంది. ముందురోజు ఉదయం రోహిత్ శెట్టి సిబ్బందికి సుమారు 90 సెకన్ల నిడివి గల ఆడియో క్లిప్ వచ్చింది. అందులో “ఫిబ్రవరిలో మీ ఇంటిపై జరిపిన కాల్పులు కేవలం ట్రైలర్ మాత్రమే. డిమాండ్ చేసిన రూ. 20 కోట్లు ఇవ్వకపోతే ఈసారి బుల్లెట్లు నేరుగా నీకే తగులుతాయి“ అని గ్యాంగ్‌స్టర్లు హెచ్చరించారు. ఈ వాయిస్, లారెన్స్ బిష్ణోయ్ ముఖ్య అనుచరుడిగా భావిస్తున్న శుభం లోంకర్‌దిగా పోలీసులు అనుమానిస్తున్నారు. 2024లో జరిగిన నేత బాబా సిద్ధిఖీ హత్య కేసుతో పాటు రోహిత్ శెట్టి ఇంటిపై కాల్పుల కేసులో కూడా శుభం లోంకర్ నిందితుడిగా ఉన్నాడు. రోహిత్ శెట్టి సిబ్బంది ఈ ఆడియో క్లిప్‌ను ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులకు అందజేశారు. ఈ కాల్పుల ఘటనపై ముంబై క్రైం బ్రాంచ్ ఏప్రిల్‌లో 1,624 పేజీల చార్జిషీట్‌ను దాఖలు చేసింది. ఇందులో 15 మందిని నిందితులుగా పేర్కొనగా, ప్రవీణ్ లోంకర్, ఆర్జో బిష్ణోయ్‌లను పరారీలో ఉన్న వారిగా ప్రకటించారు. ఈ కేసు దర్యాప్తు జరుగుతుండగానే, అదే గ్యాంగ్ నుంచి మరోసారి బెదిరింపులు రావడం గమనార్హం.

# లారీని ఢీకొన్న కారు: ఒకరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

## మంచిర్యాల-చెన్నూర్ జాతీయ రహదారిపై ప్రమాదం

**జైపూర్, జూన్ 28, ప్రభాతవార్త :** మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల –చెన్నూర్ జాతీయ రహదారిపై శ్రీరాంపూర్ జీఎం కార్యాలయ సమీపంలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఇంటర్ విద్యార్థి వెంకటసాయి (18) సంఘటనా స్థలంలో మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. జైపూర్ ఎస్సై భూమేష్ తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాలలో నివాసం ఉంటున్న పద్మ శ్రీనివాస్ వారి కుమారుడు వెంకటసాయి,





ప్రమాదానికి గురైన కారు. వెంకటసాయి (ఫైల్)

మృతుడి నాయినమ్మ ఉదయలక్ష్మి నలుగురు కలిసి వారి ఆటోకారులో పెద్దపల్లిలో శుభకార్యానికి హాజరై తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో సాయంత్రం ఇందారం ఎక్స్‌రోడ్ దాటిన కొద్ది దూరంలో లారీ ఎలాంటి ట్రాఫిక్ నియమాలు పాటించకుండా అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నిలిపి ఉండడం వలన కారు నడుపుతున్న కారు డ్రైవర్ శ్రీనివాస్ లారీని గమనిం చకపోవడం వల్ల లారీ వెనుకభాగానికి ఢీ కొనడంతో ముందు సీటులో కూర్చుని ఉన్న వెంకటసాయి అక్కడికక్కడే మృతి చెందాడని, మిగిలిన ముగ్గురికి తీవ్రగా యాలు కావడంతో ఆసుపత్రికి రలించి నట్లు తెలిపారు. మృతుని తల్లిదండ్రులు వృత్తిరీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయులు. మృతుడి తల్లి నరేందులపద్మ ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ద్విచక్ర వాహనాలు ఢీ: ఇరువురు మృతి

**రేపల్లె (బాపట్లజిల్లా), జూన్ 28, ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా రేపల్లె మండలం పెనుమూడి రోడ్‌లో ఆదివారం మధ్యాహ్నం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో కృష్ణా జిల్లాకు చెందిన ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. కృష్ణా జిల్లా కోడూరు మండలంలోని ఈరాల గ్రామానికి చెందిన గంజాల బాపనయ్య(37) తన భార్య నాంచారమ్మ,కుమారుడు సంతోష్‌కుమార్‌తో కలిసి ఎపి39కెవై7236 నెంబరు గల మోటారు బైక్‌పై రేపల్లెలోని బంధువులు ఇంటికి బయల్దేరాడు. రేపల్లె పట్టణం నుండి కృష్ణా జిల్లాలోని స్వగ్రామమైన చల్లపల్లికి వెళ్తూ రాంగ్ రూట్‌లో వేగంగా వచ్చి ఎపి40ఇటి 2998 నెంబరు గల బైక్‌ను నడిపిన రాకేష్ ఎదురుగా వస్తున్న బాపనయ్య బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో కాకి రాకేష్(27), గంజాల బాపనయ్య అక్కడికక్కడే మృతి చెందారు. ఈ రెండు మోటార్ బైక్‌లపై ప్రయాణిస్తున్న గంజాల నాంచా రమ్మ, గంజాల సంతోష్‌కుమార్,ప్రకాష్‌లు గాయపడ్డారు. నాంచారమ్మ,సంతోష్‌కుమార్‌లను చికిత్స నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు,ప్రకాష్‌ను తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.సంఘటనా ప్రదేశాన్ని రేపల్లెటౌన్ సిఐ బి.అశోక్‌కుమార్ పరిశీలించారు.మృతుడు గంజాల బాపనయ్య సతీమణి నాంచారమ్మ ఫిర్యాదుమేరకు కేసు నమో

# వాడ వాడల్లో జాతీయ పల్స్ పోలియో



శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్‌చే పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం



తొట్టంబేడుమండలంలో గాలి మురళి నాయుడు పోలియో చుక్కలు



శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌చే ఎపోలీయో చుక్కలు వేస్తున్న

శ్రీకాళహస్తి,జూన్ 28 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని వాడ వాడల్లో ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాలను అధికారులు,రాజకీయ నాయకులు పాల్గొని నిర్వహించారు.శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పల్స్ పోలియోను నిర్వహించారు.0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలను వేయటం జరిగింది. మున్సిపల్ కమిషనర్ కెవి కృష్ణారెడ్డి పర్యవేక్షణలోఈ కార్యక్రమాలను చేపట్టారు.ఈ సందర్భంగా కమిషనర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతిచిన్నారికి తప్పని సరిగా పోలియో చుక్కలను వేయించుకోవాలని సూచించారు.పోలియో రహిత సమాజం నిర్మాణానికి ప్రతి తల్లి దండ్రి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ అధికారులు, వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.శ్రీకాళహస్తిలోని శ్రీకృష్ణ ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు మల్లెంబాకంమునికృష్ణారెడ్డి సారధనయంలో పట్టణంలోని 34 వార్డులో 120మంది పిల్లలకు పోలియో చుక్కలను వేసారు.ఈ కార్యక్రమాల్లో అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.8వ వార్డులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాసారపు సుబ్బయ్య సారధ్యంలో ఎపోలియో చుక్కలను వేసారు.శ్రీకాళహస్తిలో ఏర్పాటు చేసిన జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమాల్లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు సేవలందించారు. సౌట్స్ విద్యార్థులు 30 మంది వివిఎం పల్లి, అంగన్ వాడి కేంద్రం,హనుమాన్ జంక్షన్,సాలిపేట శ్రీరామ మందిరం భాస్కర్‌పేట మున్సిపల్ పాఠశాలల వద్ద ఏర్పాటు చేసిన శిబిరాల్లో సేవలందించటంలో ఏపిజె అబ్దుల్ కలాం ఓపెన్ ట్రూప్ స్కౌట్స్ మాస్టర్ ఎస్‌కె అజారుద్దీన్ సారధ్యంలో నిర్వహించారు.

**శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో . . .**

జాతీయపల్స్ పోలియో సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసారు.ఈ శిబిరాలను ఆలయ చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ ప్రారంభించారు. భారత దేశం పోలియో లేని సమాజంగా తీర్చి దిద్దుటకు 1995 నుంచి ఈ మహమ్మారిని తరిమి కొట్టడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తూ విజయం సాధించాయని సాయిప్రసాద్ వివరించారు.ఈ కార్యక్రమాలకు తల్లిదండ్రుల సహాకారం ఎంతో అభినందనీయం అన్నారు.

**తొట్టంబేడు మండలంలో . . .**

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాలను మండలంలోని పలు గ్రామాల్లో మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాలి మురళినాయుడు సారధ్యంలో నిర్వహించారు. కొణతనేరి గ్రామంలో పంచాయతీలోని అంగన్‌వాడ పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో గ్రామానికి చెందిన 5సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలను వేసారు.ఈ కార్యనరకమాల్లో ఏఎన్‌ఎంలు సువార్త, సంధ్య,గాలి భారతి, బాలాజి,కార్తీక్‌లు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో జాతీయ బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహణ

శ్రీకాళహస్తి,జూన్ 28 ప్రభాతవార్త




శ్రీకాళహస్తిలో జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహణకు ఆంధ్ర ప్రదేశ్ బాల్‌బ్యాడ్మింటన్ జనరల్ బాడి మీటింగ్ ఆదివారం కావలిలో జరిగింది. ఈసమావేశంలో పలు అంశాలకు సంబంధించి చర్చించారు. రాష్ట్ర అకాడమి సారధ్యంలో నిర్వహించే పోటీలను ఈ సారి శ్రీకాళహస్తిలో నిర్వహిం చుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు.రాష్ట్ర అధ్యక్షుడు విజయ శంకర్‌రెడ్డి చైర్మెన్ వెంకటరావు,కార్యదర్శి బాలాజి ఆమోదం తెలిపారు.చిత్తూరుజిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో జాతీయ స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ నిర్వహించుటకు స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చినట్లు వివరించారు.ప్రతి సారి శ్రీకాళహస్తిలో నిర్వహించుటకు స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సహాయ సహకారాలు అందించటం క్రీడల పట్ల ఆయనకు గల గుర్తింపుకు నిదర్శనం అన్నారు.ఈ సమావేశంలో వెంకటస్వామితో పాటు ప్రధాన కార్యదర్శి బాలాజి,క్రాంతికుమార్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## శివయ్యసేవలో మైనారిటి సంక్షేమ కార్యదర్శి

శ్రీకాళహస్తి,జూన్ 28 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం అతిధులతో కిట కిట లాడింది. ఓ వైపు సామాన్యభక్తులుమరో వైపు అతిధులతో ఎటు చూసినా శివనామస్మరణతో మారుమోగింది. ఈ నేపద్యంలో రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్ స్వామి అమ్మవార్ల ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు.దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ ఆదేశాలతో ప్రోటోకాల్ ఎఇఓ లోకేష్‌బాబు,ఎపిఆర్ రవిలు వేదపండితులతో ప్రత్యేక స్వాగతం ఏర్పాటు చేసారు.ఆలయంలో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద ఆలయ ఇఓ వవెంకటేశులు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించి, వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.ఏర్పాట్లును ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, పర్యవేక్షకులు సి.నాగభూషణం యాదవ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ ఎం.హరియాదవ్‌లు పర్యవేక్షించారు.

## కండ్రిగలో పల్స్‌పోలియో

బుచ్చినాయుడు కండ్రిగ,జూన్ 28 ప్రభాతవార్త



జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాలను ఆదివారం బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ మురళీధర్‌రెడ్డి సారధ్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు తహశీల్దార్ లక్ష్మీనారాయణ, తెలుగుదేశం నాయకులుచిన్న పిల్లలకు పోలీయో చుక్కలను వేసి ప్రాధన్యాతను తెలిపారు. మండలంలో 30 కేంద్రాలను ఏర్పాటు చేసి 3641 మంది పిల్లలకు పోలియో చుక్కలను వేసారు. మండలంలో మొత్తం 5 సంవత్సరాల లోపుపిల్లలు 3791 మంది ఉన్నారని తెలిపారు.కాగా మిగిలిన పిల్లలకు ఈ నెల 29,30 తేదుల్లో ఇంటింటికి వెళ్లి అందించటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చుంచురామామానాయుడు మామిళ్ళ సుధాకర్‌నాయుడు సింగిల్ విండో చైర్మెన్ భాస్కర్, ఆరోగ్యసిబ్బంది,సచివాలయ సిబ్బంది మండల అధికారులు పాల్గొన్నారు.

## అమరావతిపై వైకాపా గూండాగిరికి జనమే జవాబు చెబుతారు.

తొట్టంబేడు, జూన్ 28 ప్రభాతవార్త



అమరావతిపై వైకాపా గూండాగిరిని జనమే తిప్పి కొడుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు ధ్వజమెత్తారు.ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా ప్రజలను వంచన చేస్తూ మూడు రాజధానులంటూ నాటకలాడి, రాష్ట్ర ప్రజా రాజధాని అమరావతిని చంపేసిన వైకాపా నేత జగన్మోహన్‌రెడ్డి ఆరాచక చర్యలను ఎదుర్కొని నిలబడి ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమరావతిపై వైకాపా గూండాగిరి చేయటాన్ని జనమే తిప్పి కొట్టారని వివరించారు. జూలై 1న శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిసిఎం పవన్‌కళ్యాణ్ కేంద్ర మంత్రులు పర్యటనతో పాటు యువ నాయకుడు లోకేస్ పర్యటనల గురించి చర్చించటానికి తెలుగుదేశం నాయకులు సమావేశమయ్యారు. పట్టణంలోని ఎన్‌టిఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్‌నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ పలు అంశాలను సమావేశంలో పొందుపరచి చర్చించారు.అధికారంలో ఉన్నపుడు అమరావతి రోడ్ల కంకరను కూడా వదలకుండా తవ్వేసిన ఘనత నాటి వైకాపా దొంగలది కదా? అని ప్రశ్నించారు.అమరావతిని అన్ని విధాలుగా నాశనం చేసి,ఇప్పుడు ఏ మోహం పెట్టుకుని అమరావతిలో అడుగుపెడతారని తిరగబడ్డ అమరావతి ప్రజలు బుద్ది చెప్పారన్నారు. వయస్సు వచ్చినా బుద్ధిరాని అప్పిరెడ్డి నిత్యం బూతులు మాట్లాడే అంబటి రాంబాబు ఎయిర్‌పోర్టులో పీకప్ డ్రాప్ వ్యవహారల అవినాశ్, తనను తాను సన్యాసిగా సర్టిఫై చైరుకున్న పేర్నినాని కలసి ఆడిన అమరావతి నాటకం అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు.ఈ మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ జి,ధశరధాచ్చారి, యం.సుబ్బయ్య, తెలుగుదేశం నాయకులు మిన్నల్‌రవి, డాక్టర్ యం.ఉమేష్‌రావు, జి.విజయకుమార్, కాసరం రమేష్ గోపినాథ్, బాలాజిరెడ్డి, డిల్లిబాబు, కుమార్,ఎంయస్‌రెడ్డి,రామమూర్తి,బాబునాయుడు,రారేష్,యజ్‌దాని, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం

పులిచెర్ల, జూన్ 28, ప్రభాతవార్త

పులిచెర్ల మండలంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంత మైనట్లు ఎల్లంకివారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ యల్లయ్య తెలియజేశారు. మొత్తం మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 3999 మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు గాను 3966 మందికి పోలియో చుక్కలు వేసి 99శాతం సాధించట్లు తెలియజేశారు. మిగిలిన పిల్లలకు సోమ మరియు మంగళ వారాల్లో వారి ఇంటి వద్దే ఆరోగ్య సిబ్బంది చుక్కలు వేస్తారన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు సురేంద్రనాథ రెడ్డి ఎర్రపాపి రెడ్డి గారి పల్లె నందు, సింగిల్ విండో అధ్యక్షులు లెక్కల ధనుంజయ నాయుడు దేవళంపేట నందు కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,కల్లూరుప్రాథమికఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## కమ్యూనిటి పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్

తిరుపతి హెల్త్, జూన్ 28, ప్రభాతవార్త



ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకర్ రావు సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విబిటి రాజు కేంద్ర రాష్ట్ర సహాయ కార్యదర్శి, రాష్ట్ర కోశాధికారి వేణుగోపాల్, జయరాం, ఏలూరు జిల్లా కార్యదర్శి ఫెడరేషన్ సహాయ కార్యదర్శి పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా మన్నారు దామోదర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కృష్ణమ్మ, జనార్దన్, జిల్లా కోశాధికారిగా ఆర్ భూపతి, తిరుపతి డివిజన్ అధ్యక్షులుగా గడ్డం వేణు డివిజన్ కార్యదర్శిగా కల్పన కోశాధికారిగా ప్రేమ్ కుమార్, రాష్ట్ర నాయకుల సమక్షంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా సభ్యుల అందరి అభిప్రాయాలతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## తిరుపతి జనసేన పరిశీలకురాలి నియామకం

శ్రీకాళహస్తి, జూన్ 28 ప్రభాతవార్త



తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ జనసేన పరిశీలకురాలిగా నగరం జయలలితను నియమిస్తూ పార్టీ ప్రకటించింది.ఈ మేరకు ఆదివారం ఉత్తర్వులు జారి అయ్యాయి. కొత్తగా నియమించబడిన జయలలితను పలువురు అభినందించారు. పార్టీని బలోపేతం చేసే దిశగా పవన్‌కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్రంలోని పార్లమెంటు సెగ్మెంట్‌లకు పార్టీ పరిశీలకుల నాయామక ప్రక్రియలో భాగంగా ఎంఎల్‌ఏ లోకం మాధవి పర్యవేక్షణలో శ్రీకాళహస్తికి చెందిన నగరం జయలలితను తిరుపతి పార్లమెంటు పరిశీలకురాలిగా నియమించారు.

## రెండు చుక్కలు జీవితానికి వెలుగు: ఎంఎల్‌ఏ

శ్రీకాళహస్తిరూరల్, జూన్ 28 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో ఆదివారం జాతీయ పల్స్‌పోలియో సందర్భంగా శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి చిన్నారులకు అందించారు. ప్రభుత్వం సంక్షేమశాఖ సారధ్యంలో నియోజకవర్గం వ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాలను ఎంఎల్‌ఏ సమీ క్షించారు.ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈసందర్భంగా ఆయన ఊరందూరులోని సచివాలయంలో పసిపిల్లకు పోలియో చుక్కలను వేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాల పట్ల తల్లిదండ్రులు అవగాహన కల్గి ఉండాలన్నారు. పోలియో రహిత సమాజంగా తీర్చి దిద్దుటకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని వివరించారు. ప్రపంచంలోని కొన్ని దేశాల్లో ఈ మహమ్మారి ఇప్పటికి ఉనికి చాటుకుంటుందన్నారు. మళ్ళీమన పిల్లలకుసోకే ప్రమాదం ఉందని గుర్తించిన ఎన్‌డిఏ ప్రభుత్వం ఓ ఉద్యమంలా పల్స్‌పోలియోనుచేపట్టిందని వివరించారు.పిల్లల జీవితానికి రెండు చుక్కలు ఎంతైనా అవసరం అనే నినాదాన్ని పలికించారు. ఇంకా రెండు రోజులు వైద్య సిబ్బంది ఇళ్ళ వద్దకు వస్తారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి సూచించారు.

## శివయ్య సేవలో కర్నాటక బిజెపి అధ్యక్షుడు

శ్రీకాళహస్తి,జూన్ 28 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరుని సేవలో కర్నాటక రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, ఎంఎల్‌ఏ బివై విజయేంద్ర కుటుంబసభ్యులతో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు బియస్ యూద్యూరప్ప కుమారుడు కుటుంబసభ్యులతో రాగా ఆయనకు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో ఘన స్వాగతం పలికారు. ఆయన కు ఫ్లేక్సీలతో స్వాగతం ఏర్పాటు చేసారు. ఆయన దక్షిణ గోపురం వద్దకు రాగా ఆలయ ఇఓ బికె వెంకటేశు ఆదేశాలతో ప్రోటోకాల్ ఎఇఓ లోకేష్‌బాబు,ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలి కారు. స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్ల దర్శ నానంతరం వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యకాశీర్వచనాలు అందిం చారు.ఈ కార్యక్రమాల్లో దేవస్థానం చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్, కోలా ఆనంద్‌కుమార్, ప్రత్యేకాహ్వానితులు వవెంకటరమణానాయుడు, శైలజ, ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, పర్యవేక్షకులు సి.నాగభూషణం, టెంపుల్‌ఇన్స్పెక్టర్ ఎం.హరియాదవ్, తదితరులు పాల్గొని ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## శాస్త్రీయ విధానాలు-సంప్రదాయ పద్దతుల్లో గోశాల నిర్వహణ

### సీతా సారధ్యంలో 3రోజుల శిక్షణా కార్యక్రమాలు

శ్రీకాళహస్తి,జూన్ 28 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయ సారధ్యంలో భరద్వాజ తీర్థం నిర్వహిస్తున్నగోశాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయటానికి సిటా నిర్ణయం తీసుకుంది.ఈ నేపద్యంలో ఇక్కడ పని చేసే వారికి మూడు రోజుల శిక్షణా కార్యక్రమాలను రూపొందించింది. శిక్షణా శిబిరాన్ని ఆదివారం ఆలయ చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఆలయ ఇఓ బికె వెంకటేశులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాల సభకు భారీ ఎత్తున సిబ్బంది పాల్గొన్నారు.గోసేవయే మాధవ సేవ-సిటా సారధ్యంలో గోశాలల నిర్వహణ,నిరంతర పర్యవేక్షణ,గోసంరక్షణే ధ్యేయం అను నినాదంతో కార్యక్రమూలు రూపొందించినట్లు తెలిపారు. ఈసందర్భంగా సభలో చైర్మెన్ సాయిప్రసాద్‌మాట్లాడుతూ సనాతన ధర్మంలో గోమాతకు అ త్యున్నత స్థానం కల్పించారన్నారు. ముక్కోటి దేవతలకు నిలయమైన గోవును పూజించటం అంటే సాక్షాత్తు భగవంతునికి పూజించటమే అన్నారు. కేవలం పూజలకే పరిమితం కాకుండా గోవుల సంరక్షణను ఒక బాధ్యతగా చేపట్టాలనే మహాసంకల్పంతో దేవాదాయశాఖకు అనుబంధంగా ఉన్న సితా మూడు రోజుల శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు. గోశాలను శాస్రీయంగా ఎలా నిర్వమించాలి, ఆవుల ఆరోగ్యం,పోషణ గోఆధారిత ప్రకృతి వ్యవసాయం గురించి ఎంతో విలువైన సమాచారాన్ని నిపుణుల ద్వారా తెలుసుకోవటానికి వీలుంటుందన్నారు. గోసంరక్షణ మన భాధ్యత, దేవాలయాల నిర్వహణతో పాటు గోవుల రక్షణ,పోషణ మన అందిరి కర్తవ్యం అని వివరించారు. ఆర్థిక స్వాలంబన,పంచగవ్యాల ప్రాధాన్యతను గుర్తించి వాటి ద్వారా గోశాలలను స్వయం సమృద్ధిగా ఎలా మార్చుకోవాలో ఈశిక్షణ నేర్పుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమాల్లో ఇఓ బికె వెంకటేశులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్య ఆర్‌డిఓకు పట్టదా?

శ్రీకాళహస్తి,జూన్ 28 ప్రభాతవార్త



పుష్పిత్ కర్మాగారంలో పని చేస్తున్న కార్మికులు ఆర్థాకలితో అలమటిస్తుంటే శ్రీకాళహస్తి ఆర్‌డిఓ ఇచ్చిన హామీని నెరవేర్చక పోవటం పట్ల సిఐటియూ శివమెత్తింది. ఆదివారం జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లయ్య మాట్లాడుతూ పుష్పిత్ కార్మికులకు ఆర్‌డిఓ ఇచ్చిన హామీలు,భద్రతా ప్రమాణాలు ఏ మాత్రం పెంచలేదన్నారు. వేతనాల మంజూరుతో పాటు కరెంటు, మంచినీటి సరఫరా పునురుద్ధరణ భోజన వసతులు కల్పిస్తామని శ్రీకాళహస్తి ఆర్‌డిఓ హామీ ఇచ్చి 24 గంటలు గడిచినా అమలు కాలేదన్నారు.పుష్పిల్ పరిశ్రమ యాజమాన్యం ఇప్పటికి వలస కార్మికుల పట్ల నిరంకుశ వైఖరితో వ్యవహారిస్తుందని మండి పడ్డారు. కార్మికుల తరపున సిఐటియూ పోరాటంతో దిగివచ్చిన అధికార యంత్రాంగం శ్రీకాళహస్తి ఆర్‌డిఓ శనివారం జరిపిన చర్చల్లో 24గంటల్లో కార్మికుల వేతనాలు చెల్లించేలా నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. అయితే మేనేజ్‌మెంట్ ఆదివారం కూడా కార్మికులకు భోజనం పెట్టలేదని పుల్లయ్య ఆరోపించారు.ఇప్పటికైనా ఆర్‌డిఓ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు.

# తిరుపతి డివిజన్

## నాగయ్య సేవలే అభినందనీయం : డీఎఫ్‌వో

పుత్తూరు రూరల్, జూన్ 28 ప్రభాతవార్త:

వృత్తిని దైవంగా భావించిన అటవీశాఖలో 33 సంవత్సరాలుగా సేవలు అందించిన నాగయ్యకు అభినందనీయమని తిరుపతి జిల్లా అటవీశాఖ అధికారి సాయిబాబా తెలిపారు. పుత్తూరు ఫారెస్టు రేంజ్‌శాఖలో పనిచేసే పదవీ విరమణ చేస్తున్న టి.నాగయ్య సన్మానసభ కార్యక్రమాన్ని పుత్తూరు ఫారెస్టు అధికారి మాధవి ఆధ్వర్యంలో ఆదివారం సన్మాన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ నాగయ్య గతంలో టెక్నికల్ అసిస్టెంట్‌గాపనిచేసి ఉద్యోగం, ఆయన చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వమే పదోన్నతి బీట్ ఆఫీసర్‌గా పొందుకుని ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా మంచి పేరు తెచ్చుకున్న నాగయ్యకు అభినందనీయమని తెలిపారు. అనంతరం మాధవి మాట్లాడుతూ నేను కొత్తగా వచ్చినప్పటి నుంచి అన్ని విధాలుగాసేవలు అందించారని, అలాంటి వ్యక్తికి అభినందనీయమని తెలిపారు. అనంతరం పదవీ విరమణ పొందిన నాగయ్య మాట్లాడుతూ 33 సంవత్సరాలుగా అటవీశాఖలో పనిచేసి నాకు సహకరించిన సహచరులకు, అధికారులకు ఎంతో కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు. అనంతరం డీఎఫ్‌వో చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో పుత్తూరు ఎఫ్ఆర్‌వో రవీంధర్ రావు, పిచ్చాటూరు, సెక్షన్ ఎఫ్ఎస్‌వో పి.రవీంద్ర, నాగలాపురం సెక్షన్ ఎస్ఎస్‌వో రవిప్రకాష్,పుత్తూరు ఎన్‌జీవో ఏ.నాగేంద్రరావు, గణేష్, ఫారెస్టు రేంజ్ శాఖ అబ్దుల్ బాషా, కుమారస్వామి, మాజీ సర్పంచ్ గోవిందస్వామిరెడ్డి, వివిధ శాఖ వారు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

పుత్తూరు రూరల్, జూన్ 28 ప్రభాతవార్త:

పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పుత్తూరు ఆస్పత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం పుత్తూరు ఆస్పత్రిలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. 0.5 సంవత్సరాల లోపు పిల్లలకు చుక్కలు వేయించారు. పుత్తూరు పట్టణం ఆరేటమ్మ కాలనీలో టీడీపీ అధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు, గ్రామీణ మండలంలో టీడీపీ మండలంలో పోలియో చుక్కల కార్యక్రమం జరిగింది. ఈ వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సాయినగర్ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడిగా శ్రీనివాసులు

తిరుపతి రూరల్, జూన్ 28 ప్రభాతవార్త:



మండలం పరిధిలోని సాయినగర్ పంచాయతీకి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడిగా పి. శ్రీనివాసులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన తనకు ఈ బాధ్యతలను అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రజలకు చేరువై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం తన ప్రాధాన్యంగా ఉంటుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయం కోసం పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. సాయినగర్ పంచాయతీలో వైఎస్సార్‌సీపీని మరింత బలంగా నిలబెట్టడం తన లక్ష్యమని తెలిపారు. స్థానికంగా పార్టీ కార్యకలాపాలను చురుకుగా నిర్వహిస్తూ, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడంపై దృష్టి సారిస్తానని పి. శ్రీనివాసులు పేర్కొన్నారు.

## పోలియో రహిత సమాజ స్థాపనకు కృషి చేద్దాం.!

### ఏపిఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ చినబాబు

రామచంద్రాపురం, జూన్ 28 ప్రభాతవార్త:

పోలియో రహిత సమాజ స్థాప నకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దా మని ఏపిఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ చినబాబు అన్నారు. ఆదివారం కమ్మపల్లిలో ఆయన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారం భిం చారు. రావిళ్ళవారిపల్లిలో ఎంపిడిఓ పులిరామ్‌సింగ్, రాయలచెరువుపేటలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమ్మపల్లి పిహెచ్‌సి పరిధిలో 0-5 సంవత్సరాల మధ్యన గల పిల్లలు 1671 మంది వుండగా 100 శాతం పూర్తి చేశారు. కుప్పంబాదూరు పిహెచ్‌సి పరిధిలో 2305 మంది చిన్నారులు వుండగా 2208 మందికి పోలియో చుక్కలు వేసి 95 శాతం పూర్తి చేశారు. మిగిలిన చిన్నారులకు సోమవారం వారి ఇంటి వద్దకే వెళ్ళి పోలియో చుక్కలు వేయనున్నారు ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పూర్ణ, డాక్టర్ జావెద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి ఓర్వలేకనే ఎంఎల్‌ఏపై నిరాధారమైన ఆరోపణలు

### టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి లత సుబ్రమణ్యం రెడ్డి

రామచంద్రాపురం, జూన్ 28 ప్రభాతవార్త:

చంద్రగిరి నియోజకవర్గంలో ఎంఎల్‌ఏ పులివర్తి నాని చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కూటమిలో కొంత మంది నిరాదారమైన ఆరోపణలు చేస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బాదూరు లత సుబ్రమణ్యం రెడ్డి అన్నారు. ఆదివారం రామచంద్రాపురంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధ ంగా వందలాధి కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎంఎల్‌ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాయలోపడి మేడసాని పురుషోత్తం నాయుడు వంటి కొంత మంది నాయకులు అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. మచ్చలేని ఎంఎల్‌ఏపై అవినీతి ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఎన్నో సంవత్సరాలుగా ఆయన వెంట నడిచి ఆయనను దగ్గరగా చూసినవారమన్నారు.

## వడమాలపేటలో 98 శాతం పల్స్ పోలియో

వడమాలపేట, జూన్ 28 ప్రభాతవార్త:



వడమాలపేట మండలంలో ఆదివారం 98 శాతం మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ వెన్నెల సాహితీ తెలిపారు. వడమాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 20 కేంద్రాల్లో పోలియో చుక్కలు వేశారు. మండలంలో 2692 మంది పిల్లలు ఉండగా 2645 మందికి వేశారు. మిగిలిన వారిని గుర్తించి సోమవారం ఏఎన్‌ఎంలు ఇంటి వద్దకు వెళ్లి వేస్తారని తెలిపారు. చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి ధనంజయలు నాయుడు వడమాలపేట ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు చుక్కలు వేశారు. డాక్టర్ సందీప్, సీహెచ్‌వో పురుషోత్తం రెడ్డి, మురళి, జ్యోతి, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గీతాంజలి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

తిరుపతి కార్పొరేషన్, జూన్ 28 ప్రభాతవార్త



ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్ర మాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ. సి) శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జూన్ 29వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 08772227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలియజేశారు.

## సర్ ప్రక్రియ వేగవంతంకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు..

తిరుపతి కార్పొరేషన్, జూన్ 28 ప్రభాతవార్త



జాయింట్ కలెక్టర్ ఆర్ గోవింద రావు ఆదివారం ఉదయం తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 39 వ వార్డ్ చెన్నారెడ్డి కాలనీ, 38 వవార్డ్ కేబి లేఔట్, 18 వ వార్డ్ మారుతి నగర్‌లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ సవరణ ప్రక్రియ (సర్)ను పరిశీలించిన జిల్లా జాయిం ట్ కలెక్టర్, నియోజకవర్గ ఓటర్ నమోదు ప్రత్యేకాధికారి గోవిందరావు మాట్లాడుతూ స్పెషల్ ఇంటర్వ్యూ రివిజన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అధికారులు సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి 2002 ఓటర్ల జాబితాతో పోల్చి ఎన్రోల్మెంట్ ఫారాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి గారు, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు, ఈడిటి సుధాకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో టౌన్‌బ్యాంక్ మరింత అభివృద్ధి

– ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్



చిత్తూరురూరల్, జూన్ 28 ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వంలోనే వ్యవస్థలన్నీ బాగుపడుతున్నా యని, చిత్తూరు టౌన్‌బ్యాంక్ సై తం అభివృద్ధి బాటలో నడుస్తోందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ పేర్కొన్నారు. ఆదివారం చిత్తూరు టౌన్‌బ్యాంకు మహాజన సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. స్థానిక ప్రజలు సహకారం అందిస్తే టౌన్‌బ్యాంక్ మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. అనంతరం ఉద్యోగులు కొద్ది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న జీతాలు పెంచడం జరిగిందని, జీతాల బకాయిల మెగా చెక్కును ఆయన అందజేసారు. అలాగే టౌన్‌బ్యాంక్ ఖాతాదారులకు ఎమ్మెల్యే తన స్వంత నిధులతో బ్యాగులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో టౌన్‌బ్యాంక్ చైర్మెన్ కాండ్ర రమేష్‌నాయుడు, డైరెక్టర్లు, బ్యాంకు అధికారులు, కూటమి నాయకులు చంద్రప్రకాష్, వెంకటేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోలీసు గ్రీవెన్స్

చిత్తూరుహెల్త్, జూన్ 28 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి చిత్తూరు జిల్లా పాత పోలీసు కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుండి ఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజలు హాజరై తమ సమస్యలను పోలీసు అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని వారు పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

చిత్తూరు, జూన్ 28 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోవమారం ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజలు హాజరై తమ సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు అందజేస్తే ఆ సమస్యలను క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. అలాగే నియోజకవర్గ, మండల స్థాయిల్లో సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధిత అధికారులు విధిగా హాజరై ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలను పరిశీలించి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రభుత్వం నిర్ణయించిన ధరకే తోతాపురి మామిడి కొనుగోలు



గుడిపాల, జూన్ 28 ప్రభాతవార్త:

మండల పరిధిలోని పల్ప్ ఫ్యాక్టరీలు ప్రభుత్వం నిర్ణయించిన ధర మేరకు రైతుల నుండి తోతాపురి మామిడి కొనుగోలు చేయాలని తహసిల్దారు శ్రీనివాసులు, ఎస్‌ఐ రామ్మోహన్‌లు తెలిపారు. తహసిల్దారు శ్రీనివాసులు, ఎస్‌ఐ రామ్మోహన్‌లు ఆదివారం మండల పరిధిలోని ఫుడ్ అండ్ ఇన్స్, టాసా పల్ప్ ఫ్యాక్టరీలను తనిఖీ చేశారు. టాసా పల్ప్ ఫ్యాక్టరీ తోతాపురి మామిడిని రైతుల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు రావడంతో తహసిల్దారు, ఎస్‌ఐలు టాసా పల్ప్ ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చించి రైతులకు చెల్లిస్తున్న మామిడి ధరను వారికి తెలిసే విధంగా పెద్ద బోర్డు రాసి పెట్టాలని ఆదేశించారు. అలాగే మామిడి ఆన్‌లోడ్‌లో ఎలాంటి సిఫార్సులు లేకుండా ముందు వచ్చిన ట్రాక్టర్లను ముందు ఆన్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గోపినాథ్, పల్ప్ ఫ్యాక్టరీ యాజమాన్యం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గుడిపాల, జూన్ 28 ప్రభాతవార్త:

మండల పరిధిలోని నరహరిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో 1989–90 విద్యా సంవత్సరంలో పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఆది వారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు తాము విద్యనభ్య సించిన సమయంలో విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులను రప్పించి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా పాత విద్యార్థులు పాఠశాలతో తమకు వున్న అనుబంధంను గుర్తు చేసుకోవడంతో పాటు స్నేహితులుగా పాఠశాలలో తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న పాఠశాలకు ఒక లక్ష రూపాయలు విలువ చేసే పరికరాలను విరాళంగా విద్యార్థులు అందజేశారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు తంబి బొడెబ్బనాయుడు, దొరస్వామినాయుడు, కన్నయ్యరెడ్డి, ప్రస్తుత హెడ్మాస్టర్ దుర్వాసులు, పాత విద్యార్థులు మురళీ, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం అందించండి.. లేకుంటే రాకపోకలు ఆపుతాం

బైరెడ్డిపల్లి, జూన్ 28 ప్రభాతవార్త



చెన్నై – బెంగళూరు హైవేకు స్థలాలు, పొలాలు ఇచ్చిన తమకు పరిహారం చెల్లించాలని లేకుంటే వాహనాల రాకపోకలు ఆపుతా మని పలువురు రైతులు పేర్కొన్నా రు. బెంగళూరు – చెన్నై హైవేలో వాహనాల రాకపోకలు ఆదివారం ప్రారంభమయ్యాయి. అయితే స్థానిక లింక్ బస్టాండ్ టోల్‌గేట్ వద్ద భూములు ఇచ్చిన వారు అడ్డుకున్నారు. పరిహారం అందకుండానే రోడ్డును ప్రారంభించడం తగదన్నారు. అనంతరం తహశీల్దార్ ప్రసన్నకుమార్ రైతులతో మాట్లాడి నచ్చజెప్పారు. త్వరగా తమకు న్యాయం చేయాలని తహశీల్దార్‌ను కోరారు.

## పల్స్ పోలియో విజయవంతం

బైరెడ్డిపల్లి, జూన్ 28 ప్రభాతవార్త

మండలంలో ఆదివారం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైనట్లు వైద్యాధికారి విజయ్‌చంద్ర తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా ఈ కార్యక్రమం గ్రామాల్లో కొనసాగింది. కార్యక్రమాల్లో డాక్టర్ షాలిని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 4400 మందికి పోలియో చుక్కలు

పెద్దపంజాణి, జూన్ 28 ప్రభాతవార్త



మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. మండలంలో 0–5 ఏళ్లలోపు చిన్నారులు 4513మంది ఉండ గా ఆదివారం సాయంత్రం నాటికి 4400మందికి 97.5 శాతం మేర పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. సోమవారం సైతం ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

## బీజేపీ నేత అంత్యక్రియలకు కూటమి నాయకులు హాజరు

పుత్తూరు రూరల్, జూన్ 28 ప్రభాతవార్త:



పుత్తూరులో నగరి నియోజకవర్గ బీజేపీ నాయకుడు కనుములూరు హరిబాబు మృతికి ఆదివారం పుత్తూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీవరత్నం నాయుడు, నాయకులు, కార్యకర్తలు నివాళులర్పిం చారు. హరి మృతికి కూటమి పార్టీలకు తీరని లోటని వారు పేర్కొంటూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో మాజీ వైస్‌చైర్మన్ ఆనంద్, మాజీ కౌన్సిలర్లు గోపి, జి.బాబు, విక్కీరాయల్, బి.ఆర్. ముం ళీ కృష్ణతో పాటు పలువురు టీడీపీ, బీజేపీ నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## నాగలాపురంలో పోలియో చుక్కల పంపిణీ



నాగలాపురం, జూన్ 28 ప్రభాతవార్త:

నాగలాపురం మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జాతీయ పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసీ) చైర్మన్ దామోధరన్ ప్రారంభించి చిన్నారులకు చుక్కలు వేయించారు. అలాగే అంగన్‌వాడీ సిబ్బంది, ఏఎన్ం వైద్య సిబ్బంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి తల్లిదండ్రులకు పోలియో నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి శ్రీనివాస యాదవ్, ఎంఎస్ రవి, టీడీపీ నాయకుడు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వేదనారాయణస్వామి ఆలయం వద్ద పోలియో కేంద్రం ఏర్పాటు



నాగలాపురం, జూన్ 28 ప్రభాతవార్త:

నాగలాపురంలోని వేద నారాయణస్వామి ఆలయం సమీపంలో ఆదివారం పల్స్ పోలియో కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్నారు. తమ పిల్లలకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని వైద్య సిబ్బంది తల్లిదండ్రులకు సూచించారు. ఉదయం నుంచి పలువురు తల్లిదండ్రులు చిన్నారులను తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయిస్తున్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో 93 శాతం లక్ష్యం పూర్తి

నాగలాపురం, జూన్ 28 ప్రభాతవార్త:



నాగలాపురం మండలంలోని 38 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. మండల వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 4,551 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించగా, అందులో 4,241 మంది చిన్నారులకు చుక్కలువేయించారు. దీంతో సుమారు 93 శాతం లక్ష్యం పూర్తయిందన్నారు. మిగిలిన చిన్నారులకు కూడా ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయించే ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఐదేళ్ళ లోపు చిన్నారికి తప్పని సరిగా చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బందిని ఆయన అభినందించారు.

## నారాయణవనంలో పల్స్ పోలీయో 95 శాతం నమోదు

నారాయణవనం, జూన్ 28 ప్రభాతవార్త :



మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలీయో చుక్కలను 95శాతం వేయించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్, టిడిపి సత్యవేదు నియోజకవర్గ బూత్ లెవల్ ఏజెంట్ కన్వీనర్ కోనేటి సుమన్‌కుమార్ పోలీయో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలో 95శాతం నమోదు చేయడం జరిగిందని, 4458 మంది పిల్లలకు ఈ చుక్కలను వేయించడం సంతోషమన్నారు. మిగిలిన శాతాన్ని కూడా మరో రెండు రోజుల్లో సిబ్బంది పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అచ్చుకట్ల హరి, మాణిక్యంరెడ్డి, బాలమురుగన్, పిజి ముఖేష్, ఎరికంబట్టు మురళి, గోవిందశెట్టి, డాక్టర్లు దర్శిత్‌రాజ్,రాగసుధ, సిబ్బంది అందరు పాల్గొన్నారు.

## విద్యార్థులు గ్రంథాలయ సేవలను ఉపయోగించుకోవాలి

: జిల్లా గ్రంథాలయ చైర్మన్

నారాయణవనం, జూన్ 28 ప్రభాతవార్త :



శాఖ గ్రంథాలయాల సేవలను ఉపయోగించుకోవాలని చిత్తూరు ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని ఎన్నో కొత్త కొత్త సంస్కరణలను తీసుకువస్తున్నట్టు గర్తు చేశారు. గ్రంథాలయాల్లో ఎన్నో కొత్త కాంఫిటేషన్ పుస్తకాలను వుంచామని, కాంఫిటేషన్ పరీక్షలకు సిద్దమవుతున్న వారు ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం పాఠకులతో ప్రత్యేకంగా మాట్లాడారు. కల్పిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మరింత మంది పాఠకులకు ఉపయోగపడే విధంగా పని చేయాలని గ్రంథాలయ అధికారి జీవన్‌కు సూచనలు ఇచ్చారు. చైర్మన్ గ్రంథాలయ అధికారి జీవన్ దుశ్శాలువతో సత్కరించారు, ఆయనతో పాటు మాజీ ఎంపిపి పి గోవిందస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## ఆర్యవైశ్యులచే గంగమ్మకు సారే సమర్పణ

తిరుచానూరు జూన్ 28 ప్రభాతవార్త



తిరుచానూరు గంగమ్మ జాతర సందర్భంగా ఆర్యవైశ్య సంఘం వారిచే భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సారే సమర్పణ కార్యక్రమంజరిగినది శ్రీపద్మావతి ఆర్య వైశ్య నిత్యాన్నదాన సేవా సమాజం అధ్యక్షుడు తానుకొండ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సెక్రెటరీ సతీష్ మరియు కోశాధికారి రవిచంద్రగుప్త మహిళా మండలి మహిళా కిరణాలు, యువకిరణాలు చేతుల మీదుగా సారెను మంగళ వాయిద్యాల తో అమ్మవారికి సమర్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు తానుకొండ సతీష్ కుమార్ మాట్లాడుతూ గంగమ్మ వారికి సారే సమర్పించడం ఎంతో ఆనందదాయకమని తిరుచానూరు ప్రజలందరూ సొంత ఎల్లవేళల సంతోషంగా ఉండాలని అమ్మవారినీ ప్రార్థించామన్నారు.ఈ కార్యక్రమంలో యువ కిరణాల అధ్యక్షుడు కళ్యాణ్, కార్యదర్శి సాయిరాం,మహిళా మండలి మరియుకిరణాలు అపర్ణ, ప్రతిమ, రేవతి, ఇందిర, శైలజ రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు

## కేవీబీ పురంలో పల్స్ పోలియో

కేవీబీ పురం, జూన్ 28 ప్రభాతవార్త:



మండలంలోని గ్రామ పంచాయతీలోని గ్రామాల్లో చిన్నారులకు పోలింగ్ బూతుల ద్వారా అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల చిన్నారుల వరకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల కేంద్రమైన కేవీబీ పురంలో స్థానిక వైద్యాధికారులు నాయక్, వైద్య సిబ్బంది పిల్లలకు చుక్కలు వేశారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మునస్వామి యాదవ్, కోవనూరు సింగిల్‌విండో చైర్మన్ జి.ప్రకాష్‌నాయుడు, టీడీపీ సీనియర్ నాయకుడు ఏ.శివరావు, ఆరె గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజారాం, సత్యవేదు నియోజకవర్గ తెలుగు ప్రొఫెసర్ వింగ్, కరపారెడ్డి కందస్వామి, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## విజయపురంలో పల్స్ పోలియో కార్యక్రమం



విజయపురం, జూన్ 28 ప్రభాతవార్త:

మండల పరిధిలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఐదేళ్ళ లోపు గల 2782 మంది చిన్నారులను లక్ష్యంగా నిర్ధారించగా తొలి రోజు 2691 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడంతో 96, 73 శాతం సాధించినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి విష్ణుప్రియ తెలిపారు.అంతేగాక అధిక ప్రమాదాల ప్రాంతాలను సందర్శించి 16 కుటుంబాలను పరిశీలించి 8 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు ఆమె వివరించారు. మిగిలిన పిల్లలకు 29,30 తేదీల్లో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేసి వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మిపతిరాజు, ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ జిల్లా అధ్యక్షుడు చుక్క ధనంజయ యాదవ్, టీడీపీ మండల అధ్యక్షుడురమేషరాజు,సింగిల్‌విండోఅధ్యక్షుడుబాబుయాదవ్,పీహెచ్‌సీ మధుర, సామాజిక ఆరోగ్య అధికారి భాగ్యలక్ష్మి,సూపర్‌వైజర్లుభారతి,చంద్రమోహన్,ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు, సంఘ మిత్రలు పాల్గొన్నారు.

## రేణిగుంట మండలంలో పల్స్ పోలియో విజయవంతం

రేణిగుంట, జూన్ 28 ప్రభాతవార్త



రేణిగుంట మండలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో ఆదివారం 95.24 శాతం లక్ష సాధన కంటే ఎక్కువ జరిగింది. మండలంలో 8388 ఐదు సంవత్సరంలోపు పిల్లలు ఉండగా 79 89 మందికి పల్స్ పోలియో చుక్కలు వేశారు. పల్స్ పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలకు 29, 30 తేదీలలో ఇంటింటికి తిరిగి పల్స్ పోలియో చుక్కలు వేస్తారు. రేణిగుంట మండలంలో ఒక మొబైల్ వాహనం, రైల్వే స్టేషన్, బస్టాండ్, విమానాశ్రయాలతో పాటు 40 బూతుల ద్వారా పల్స్ పోలియో చుక్కలు వేశామని మెడికల్ ఆఫీసర్ తేజస్విని తెలిపారు. పోలియో రహిత దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె అన్నారు. ఇప్పటికే దాదాపు దేశంలో చాలావరకు పోలియో వ్యాధిని అరికట్టగలిగామన్నారు. చిన్నారులకు రెండు పోలియో చుక్కలు అంగ వికలాంగత్వం లేని ఉజ్వల భవిష్యత్తును ఇస్తుందన్నారు... మండలంలోని అనేక బూతుల్లో ఆయా ప్రాంతాలకు చెందిన టిడిపి, బిజెపి, జనసేన నేతలు అధికారులతో కలిసి పోలియో చుక్కలు వేశారు. జి పాలెం అంగన్వాడీ కేంద్రంలో టిడిపి సీనియర్ నేత రాజశేఖర్ రెడ్డి, రేణిగుంట పంచాయతీ కార్యాలయంలో జనసేన నేత మిథున్ శాలి, గాజులమండ్యం నందు టిడిపి సీనియర్ నాయకులు శ్రీ రాజ్, అధికారులతో కలిసి పోలియో చుక్కలు వేశారు....

## కిల్లి రవి మృతిపై సిట్ ఏర్పాటు చేయాలి




రేణిగుంట జూన్ 28 ప్రభాతవార్త

సి ఆర్ ఎస్ ఉద్యోగి కిల్లి రవి మృతిపై సిట్ ఏర్పాటు చేయాలని న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాయప్పనేని హరికృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు రేణిగుంట డిఎస్పి ద్వారా జిల్లా ఎస్పీ, కార్యాలయం నందు ఆదివారం వినతి పత్రం సమర్పించినట్లు ప్రకటనలో తెలిపారు. కిల్లి రవి మరణానికి ముందు, తరువాత జరిగిన పరిణామాలపై సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు జరపాలని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రి, హెచ్‌ఆర్డి మంత్రులకు ఈ మెయిల్ ద్వారా మెమోరాండం పంపినట్లు ప్రకటన ద్వారా తెలియజేశారు. అర్జీ సమర్పించిన వారిలో ఇండియన్ రైల్ మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షులు ఎస్ వీరయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు జాకీర్, నరసింహ తదితరులు ఉన్నారు...

## వ్యవస్థలో సచ్ఛీలత సభ్యుల సమృద్ధికి దోహదం

### ఘనంగా స్వమాక్స్ 26వ వార్షికోత్సవ సమావేశం

### పదిలో ప్రతిభకు ప్రోత్సాహక నగదు పురస్కారాలు



చంద్రగిరి, జూన్ 28 ప్రభాతవార్త:

వ్యవస్థలో సచ్ఛీలత కొనసాగిస్తే వ్యవస్థలోని సభ్యుల సమృద్ధికి దోహదపడగలదని జడ్పీటిసి చిల్లకూరి యుగంధర్ రెడ్డి అన్నారు. స్థానిక స్వమాక్స్ కార్యాలయంలో ఆదివారం 26వ వార్షికోత్సవ సర్వ సభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణముఖి మహిళా పరస్పర సహకార సంఘం (స్వమాక్స్) 26వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ఈ సమయంలో సభ్యులకు, నిర్వహకులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. స్వమాక్స్ సిఈఓ సంగీతం విశ్వనాథ్ 2025–26 నివేధిక వినిపిస్తూ 12 మండలాలోని 442 గ్రామాలలో 11,070 మంది సభ్యులుగా వున్నట్లు తెలిపారు. సంఘ సభ్యుల ఆర్థికాభివృద్ధికై 354 గ్రామాలలో 2124 కుటుంబాలకు రూ.14,70,77,000/- కోట్లు రుణ సహాయం అందించడం జరిగిందన్నారు. అనంతరం సంఘంలోని కుటుంబాలలోని 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన 183 విద్యార్థులకు రూ.3,50,000/-లు నగదు పురస్కారం అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం టి.మునిచంద్ర, సహకార స ంఘం అధికారి సుధాకర్, సంఘం అధ్యక్షురాలు పి.శివకుమారి, సభ్యులు పావని, షర్మిల, ఫరీదా, హైమావతి, లక్ష్మి, జగదీశ్వరి, సిబ్బంది పి.సుబ్రమణ్యం, ఎస్.రామనాథ రెడ్డి, ఎం.రవి, అంజి, యశోద, ఉమ, కౌసల్య, మీనా, హరి, లోకేష్, 600 మంది సభ్యులు పాల్గొన్నారు.

## హోమ్‌గార్డ్ ద్విచక్ర వాహనానికి నిప్పు

### గుర్తు తెలియని దుండగులు దుశ్చర్య



చంద్రగిరి, జూన్ 28 ప్రభాతవార్త:

స్థానిక బ్రాహ్మణవీధిలో గుర్తు తెలియని దుండగులు హోమ్‌గార్డ్ రవిప్రకాష్ ద్విచక్ర వాహనానికి నిప్పుపెట్టి దహనం చేశారు. ఇంటిముందు పార్క్ చేసిన వాహనానికి శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు నిప్పు పెడుతున్న సమయంలో ఏదో శబ్దం వస్తుందని రవిప్రకాష్ కుమార్తె వెలుపలికి రావడంతో బైక్ మంటల్లో కాలిపోతుండటాన్ని గమనించి తండ్రికి చెప్పింది. దీంతో ఇంట్లోనుండి వచ్చిన రవిప్రకాష్ తన వాహనం మంటల్లో దహించుకుపోవడాన్ని చూసి ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. అయితే ఫైర్ సిబ్బంది వచ్చేలోపే ద్విచక్ర వాహనం పూర్తిగా మంటల్లో దహనమయ్యింది. దీనిపై రవిప్రకాష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిసి ఫుటేజీలను పరిశీలించి నిందితులను అరెస్ట్ చేసి న్యాయం చేయాలని కోరారు.

# సిఎం పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు: ఎస్పీ



రైల్వేకోడూరు రూరల్, జూన్ 28 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,కేంద్రమంత్రి చౌహాన్ రేపు ఈ నెల 2 వ తేదీన రైల్వేకోడూరు నియోజకవర్గానికి రానున్న సందర్భంలో భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 2న ముఖ్యమంత్రి, ఉపముఖ్య మంత్రి కేంద్ర మంత్రుల పర్యటన నేపథ్యంలో సమగ్ర భద్రతా ప్రణాళిక యాంటీ సాబోటాస్ తనిఖీలు, బాంబు నిర్వీర్య దళం, డాగ్ స్వాడ్, ఇంటిలిజెన్స్, ట్రాఫిక్, కమ్యూనికేషన్, వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయన తెలియజేశారు. అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించరు రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం ముక్కావారి పల్లె సమీపంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రులు చౌహన్ పాల్గొననున్న బహిరంగ సభ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై తిరుపతి జిల్లా పోలీసు కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. విఐపి పర్యటన దృష్ట్యా ఎటువంటి భద్రత లోపాలకు చోటు లేకుండా పటిష్ట సెక్యూరిటీ సూత్రాన్ని ఖచ్చితముగా అమలు చేయాలని స్పష్టం చేశారు. అదే సమయంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపడుతూనే సాధారణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సభా ప్రాంగణం విఐపి రాకపోకల మార్గాలు హెలిపాడ్ వేదిక పరిసరాలు పార్కింగ్ ప్రదేశాలు ప్రజల ప్రవేశ నిష్క్రమణల మార్గాలు ట్రాఫిక్ మళ్లింపులు బందోబస్తు పాయింట్లు అత్యవసర స్పందన వ్యవస్థలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమం ముగిసే వరకు సభా ప్రాంగణం పరిసర ప్రాంతాలు వీఐపీ మార్గాలలో యాంటీ సాబోటాస్ తనిఖీలు నిరంతరాయంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు శ్రీనివాసులు, రవి మనోహర్ ఆచారి,శ్రీలత, శ్రీనివాసరావు, ఎస్ బి డిఎస్పి గీతా కుమారి,జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు,ఆర్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# గణనాధుని సన్నిధిలో రాష్ట్ర ఇంటలిజెన్స్ ఎస్పీ



కాణిపాకం, జూన్ 28 ప్రభాతవార్త: రాష్ట్ర ఇంటలిజెన్స్ ఎస్పీ రమాదేవి ఆదివారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి స ఏవలో పాల్గొన్నారు. అలాగే వారు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం నవగ్రహ ఆలయంలో కూడా ప్రత్యేకపూజలు నిర్వహించారు. వారికి ఆలయ వేద మండపంలో ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ, ప్రసాదాలను, చిత్రపటాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, సూపరెండెంట్ కోదండపాణి, కాణిపాకం ఎస్సై నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్‌పోలియో విజయవంతం



తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి: ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు తిరుమలలో నిర్వహించిన పల్స్ పోలియో విజయవంతమైంది. ఐదువేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆదివారం ఉదయం శ్రీవారి ఆలయం వద్ద టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి లాంఛనంగా ప్రారంభించారు.

# శ్రీకాళహస్తిలో భక్తి శ్రద్ధలతో రొట్టెల పండగ



శ్రీకాళహస్తి,జూన్ 28 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని దర్గామిట్ట వద్ద వెలసిన జుంలేపీర్‌షావలి అల్లాహ్ దర్గా నిర్వాహకులచే మొహర్రం సందర్భంగా ఆదివారం రొట్టెల పండుగా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మతాలు వేరైనా, మనుషులందరి ఆశలు, విశ్వాసాలు ఒక్కటేనని చాటి చెప్పె పండగ రోట్టెల పండగన్నారు. వివిధ ప్రాంతాల నుంచి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు ఎపెద్ద సంఖ్యలో హాజరై తమ మొక్కులను తీర్చుకున్నారు. ముఖ్యంగా సంతానం, ఆరోగ్యం, విద్య,ఉద్యోగం, వివాహం వంటి కోరికలతో మొక్కులు తీర్చుకున్నారు. మొక్కులు తీరిన వారు కూడా తిరిగి రొట్టెలను వదలి పెట్టారు. దర్గా నిర్వాహకులు భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించారు. మత సామరస్యానికి ప్రతికగా నిలిచే రోట్టెల పండగలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని భక్తి, ఐక్యతను చాటుకున్నారు.ఈ సందర్బంగా వచ్చిన భక్తులకు అన్నదానం జరిపారు.దర్గా నిర్వాహకులు సయ్యద్ ఆహమ్మద్ బాబా,గరికపాటి రమేష్‌ల సారధ్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.

# ఘనంగా ప్రారంభమైన ఐసిఏఐ సిఏ క్రికెట్ లీగ్-2026

**- ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించిన శాప్ చైర్మన్ రవి నాయుడు**




తిరుపతి క్రీడ, జూన్ 28 ప్రభాతవార్త: తిరుపతిలోని ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన సిఏ క్రికెట్ లీగ్ – 2026 పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ రవి నాయుడు ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ ప్లే టూగెదర్, కంప్లీట్ టూగెదర్, సెలబ్రేట్ టూగెదర్ అనే స్ఫూర్తిదాయక నినాదంతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ క్రీడాస్ఫూర్తిని, స్నేహభావాన్ని, జట్టుగా పనిచేసే తత్వాన్ని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. వృత్తిపరమైన బాధ్యతలతో పాటు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. చార్టర్డ్ అకౌంటెంట్లు తమ వృత్తి జీవితంలో ఎంత క్రమశిక్షణతో వ్యవహరిస్తారో, అదే ఉత్సాహం, క్రీడా స్ఫూర్తితో మైదానంలోనూ ప్రతిభ కనబరచాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న, పోటీల్లో పాల్గొంటున్న అన్ని జట్లను, క్రీడాకారులను ఆయన హృదయపూర్వకంగా అభినందించారు. అనంతరం స్వయంగా బ్యాటింగ్ చేసి క్రికెట్ లీగ్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చార్టెడ్ అకౌంటెంట్స్‌తో ముచ్చటించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిఏఐ కార్యవర్గ సభ్యులు సింహాద్రి మన్నెం, బాలాజీ కామిశెట్టి, నరేంద్ర మాడపాటి, తిరుమలేష్ నాయుడు, మధనమోహన రెడ్డి, మధుసూదన బాబు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల నృత్యాలతో హోరెత్తిన మహతి

**-అభిమానుల సందడితో ముగిసిన జాతీయ సంగీత నృత్యోత్సవాలు**



తిరుపతి,జూన్ 28ప్రభాత వార్త: శ్రీకృష్ణదేవరాయ కళా దర్బార్-రాయలసీమ రంగ స్థలం జాతీయస్థాయి జానపద సంగీత, నృత్య పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. మహతి కళాక్షేత్రం వేదికగా జరిగిన ఈ నృత్యోత్సవాలు కళాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి.రాత్రి జరిగిన పోటీల్లో వివిధ కళాబృం దాలు ప్రదర్శించిన సంప్రదాయ కళారూపాలు ప్రేక్షకుల నుంచి ఘనమైన చప్పట్లతో ప్రశంసలు అందుకున్నాయి. అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో యాదవకార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, టిటిడి మాజీ బోర్డుసభ్యుడు పోకల అశోక్‌కుమార్, ఏకవీరఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రతాప్ స్వామి, దుగ్గాండ్ల కుమారస్వామి, ఫిలింసొసైటీ ప్రతినిధులు వేణుగోపాల్‌రెడ్డి, వైఎస్‌బాబు హాజరై విజేతలకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. జాతీయస్థాయి సంగీత, నృత్య, జానపద పోటీలను ఏటా నిర్వహిస్తూ కళాకారులకు ప్రోత్సాహం అందిస్తున్న రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, కార్యదర్శి రాజాతో పాటు నిర్వాహక బృందాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు.







